





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 307 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 13 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :307 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 13 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# పోలీసు రాజ్యమా?..
# బాబు నియంతృత్వ రాజ్యమా?

- రాష్ట్రంలో జరుగుతున్న అణచివేతలపై వైయస్ జగన్ ఆగ్రహం
- ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్య ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోంది
- పోలీసులతో అధికార దుర్వినియోగం చేయిస్తూ అసమ్మతి గళాలను నులిమేస్తున్నారు
- వేధింపులు ఎదురైనా సరే ప్రజల సమస్యలపై పోరాడుతూనే ఉంటాం
- వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ ట్వీట్

పెన్ పవర్ డెస్క్:చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో జరుగుతున్న అణచివేతలపై వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రాశ్నించే గొంతులను నులిమేస్తున్నారంటూ శనివారం తన ఎక్స్ ఖాతాలో ఆయన ఓ పోస్ట్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం, నిరసనలు తెలియజేడం, సమావేశాలు నిర్వహించుకోవడం.. బలమైన పునాదులు. అలాంటిది పునాదులను ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం నాశనం చేసే ప్రయత్నంలో ఉందని వైయస్ జగన్ మోహన్‌రెడ్డి మండిపడ్డారు.



ఎక్స్ వేదికగా వైయస్ జగన్..

పోలీసులు, మీడియా యంత్రాంగాలను ఉపయోగించి ప్రశ్నించే గొంతులను చంద్రబాబు ప్రభుత్వం నొక్కేసే ప్రయత్నం చేస్తోంది. ప్రశ్నించడానికి, నిరసన తెలపడానికి, సమావేశం కావడానికి ఉన్న హక్కులు ప్రజాస్వామ్యానికి పునాదులు. ఇవి ప్రజలకు తమ సమస్యలను స్వేచ్ఛగా వ్యక్తపరచడానికి, ప్రభుత్వాలకు తమ బాధ్యతను గుర్తు చేయడానికి ఉన్నాయి. అయితే ఏపీలో అలాంటి వాటిని చంద్రబాబు ప్రభుత్వం కఠినంగా అణచివేస్తోంది.

ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకుని ప్రభుత్వం నుండి సమాధానం కోరుకునే అవకాశం ఉండాలి

అయితే ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్య ప్రాథమిక హక్కులు భంగం కలుగుతోంది

చంద్రబాబు నిరంకుశ పాలనలో అడ్డగోలుగా అణచివేయపడుతోంది

పోలీసులతో అధికార దుర్వినియోగం చేయిస్తూ అసమ్మతి గళాలను నులిమేస్తున్నారు

పోలీసు రాజ్యమా? నియంతృత్వ రాజ్యమా? అన్నట్టుగా మారింది

చట్టానికి లోబడి నిరసనలు తెలిపినా.. అణచివేతలు, అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోంది

ఇది ప్రజాస్వామ్యం మీద జరుగుతున్న దాడి

ప్రతిపక్షం, ప్రజలు, నిరసనకారుల గొంతును రాష్ట్రంలో నులుమేస్తున్నారు

పోలీసు వ్యవస్థను అడ్డంపెట్టుకుని నియంతృత్వ పాలనతో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ప్రజలు, ప్రతిపక్షం చట్టబద్ధమైన సమస్యలను లేవనెత్తిన ప్రతిసారీ..

వివరాలు 2లో..

# రాష్ట్రంలో కల్తీ మద్యం చావులకు చంద్రబాబే కారణం

- మండిపడ్డ మాజీ మంత్రి మేరుగు నాగార్జున
- తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షుడు మేరుగు నాగార్జున
- డిస్టిలరీల నిర్వాహకులంతా టీడీపీ వారే
- మద్యం తయారీకి యథేచ్ఛగా స్పిరిట్ వాడకం
- కల్తీ మద్యాన్ని బ్రాండెడ్ మద్యంగా విక్రయం
- ప్రతి మూడు బాటిల్స్‌లో ఒక బాటిల్ కల్తీ మద్యమే
- టీడీపీ నాయకుల ధన దాహానికి అమాయకుల ప్రాణాలు బలి
- మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆగ్రహం



పెన్ పవర్ డెస్క్: రాష్ట్రంలో కల్తీ మద్యం సిండికేట్లను తెరవెనుక నడిపిస్తున్న సీఎం చంద్రబాబు ధనదాహానికి అనేక మంది అమాయకుల ప్రాణాలు బలవుతున్నాయని వైయస్ఆర్‌సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగు నాగార్జున మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి చెందిన వారి గుప్పిట్లోనే మద్యం తయారీ డిస్టిలరీలు ఉన్నాయని, వాటి ద్వారా కల్తీ మద్యంను రాష్ట్రంలో ఏరులై పారిస్తున్నారని అన్నారు. ఏపీలో విక్రయిస్తున్న ప్రతి మూడు బాటిళ్ళలో ఒక బాటిల్ కల్తీ మద్యంగా ఉందంటేనే ఈ రాష్ట్రంలో నారా వారి కల్తీ సారా ఎంతగా చెలామణి అవుతుందో అర్థం చేసుకోవచ్చని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే...

**కల్తీ మద్యం దందా వెనుక టీడీపీ కీలక నేతలు**

రాష్ట్ర వ్యాప్తంగా కల్తీ మద్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా సాగుతోంది.

వివరాలు 2లో..

# ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

- ఢిల్లీలో సీఎం చంద్రబాబు రెండ్రోజుల పర్యటన
- కేంద్రమంత్రులతో భేటీలు
- రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై చర్చ
- ఈ నెల 17న రాష్ట్రానికి తిరిగి రాక



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు

వివరాలు 2లో..

# "చీకట్లో" వ్యాఖ్యల ఫలితం... పేర్ని నానిపై కేసు నమోదు



- చిక్కుల్లో పడిన వైసీపీ నేత పేర్ని నాని
- టీడీపీ నేత కనపర్తి శ్రీనివాసరావు ఫిర్యాదుతో అవనిగడ్డలో కేసు నమోదు
- వైసీపీ సమావేశాల్లో తీవ్ర వ్యాఖ్యలు చేసిన పేర్ని నాని
- రెచ్చగొట్టేలా ఉన్నాయంటున్న టీడీపీ నేతలు

పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని చిక్కుల్లో పడ్డారు. ఆయనపై అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పామర్రు, అవనిగడ్డ నియోజ కవర్గాల్లో జరిగిన వైసీపీ సమావేశాల్లో ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఈ కేసుకు కారణం. టీడీపీ నేత

వివరాలు 2లో..

# కుర్చీ దొరకడం అంత ఈజీ కాదు..



- కుర్చీ కోసం మేం ఆరాటపడుతుంటే మీరేమో కుర్చీ దొరికినా కూర్చోవట్లేదు
- బెంగళూరు అడ్వొకేట్ల సమావేశంలో డీకే వ్యాఖ్యలు
- సీఎం కుర్చీ వివాదం నేపథ్యంలో వైరల్ గా మారిన కామెంట్స్

వివరాలు 2లో..

# విదేశీ డిగ్రీలతో అప్పులపాలు కావొద్దు




- హైదరాబాదులోని నల్సార్ లా యూనివర్సిటీ 22వ స్నాతకోత్సవం
- ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్
- విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ మాత్రమేనని వెల్లడి
- భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని ఉద్ఘాటన

పెన్ పవర్ డెస్క్: హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్స వం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ సుజయ్ పాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో న్యాయరంగంలోకి ప్రవేశిస్తున్న యువ న్యాయవాదులకు మరియు విద్యార్థులకు కీలక సలహాలు ఇచ్చారు. విదేశీ డిగ్రీల కోసం

వివరాలు 2లో..

# నా కుమారుడు అమెరికా ప్రెసిడెంట్ కావాలనేది నా కోరిక

- తన కుమారుడు అమెరికాలో పుట్టి పెరిగాడన్న పాల్
- మస్క్ తో కలిసి పనిచేసే అవకాశాలున్నాయని వ్యాఖ్య
- నర్సు నిమిష ప్రియకు క్షమాభిక్ష పెట్టాలని విన్నపం



పెన్ పవర్ డెస్క్:అమెరికాను కాపాడేందుకు మూడో పార్టీ కావాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. మస్క్ తో కలిసి పనిచేసే అవకాశాలున్నాయని చెప్పారు.

వివరాలు 2లో..

# అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు

- వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల సమస్యలపై షర్మిల ఆందోళన
- సీఓఏ అధికారులను కలిశానని షర్మిల వెల్లడి
- సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీ వెళతామని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..

# జగన్ మనసులోని మాటలనే పేర్ని నాని, ప్రసన్న మాట్లాడుతున్నారు

- జగన్ ను ప్రజలు లేవకుండా చేశారన్న దేవినేని ఉమ
- సింగయ్య భార్యను బెదిరించి తప్పుడు ప్రకటన ఇప్పించారని మండిపాటు
- విజయసాయి భగవద్గీత శ్లోకాలు వల్లిస్తున్నారని ఎద్దేవా



పెన్ పవర్ డెస్క్:151 సీట్లు గెలిచామనే మదంతో జగన్ ఇష్టానుసారం వ్యవహ రించారని... దీంతో 11 సీట్లతో ప్రజలు ఆయనను లేవకుండా చేశారని టీడీపీ నేత దేవినేని ఉమ ఎద్దేవా చేశారు. చీకట్లో కన్నుకొట్టే తప్పుడు పనులు చేయడం వల్లే ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు.

వివరాలు 2లో..

# శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ



- ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నామన్న ఆనం
- 160 ఆలయాల్లో భక్తుల దర్శనాన్ని సులభతరం చేశామని వెల్లడి
- నాణ్యమైన ప్రసాదాలను అందిస్తున్నామన్న మంత్రి

వివరాలు 2లో..

# సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

- లిక్కర్ స్కామ్ కేసులో నేడు విచారణకు హాజరుకావాల్సిన విజయసాయి
- ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయంటూ సిట్ కు సమాచారం పంపిన వైనం
- విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానన్న విజయసాయి



పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కామ్ కేసు విచారణకు మాజీ రా జ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి డుమ్మా కొ ట్టారు. ఈ ఉదయం 10 గంటలకు సిట్ ముందు విచారణకు విజయసాయి హాజరు కావాల్సి ఉంది. అయితే, ఈరోజు విచారణకు తాను హాజరుకా లేనని సిట్

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పత్తాలేకుండా పోయారే

వైసీపీ నేత ఆదిమూలపు సురేష్ ను ఎక్కడైనా చూశారా? కనిపించారా? ఏమయిపోయారు? పార్టీ అధికారం నుంచి వైదొలగిన తర్వాత ఈయన గారు ఎటు వెళ్లారో తెలియడం లేదు పార్టీకి కూడా అందుబాటులో లేకుండా పోయారు. వైసీపీ హయాంలో పూర్తి కాలం మంత్రిగా పనిచేసినా అధికారం కోల్పోయిన తర్వాత మాత్రం కనిపించకుండా పోవడం క్యాడర్ లో కూడా ఒకింత అసహనం పెరిగిపోయింది. ఆదిమూలపు సురేష్ వరసగా మూడు నియోజకవర్గాల్లో పోటీ చేసి మరో రికార్డును సొంతం చేసుకున్నారు. ఆదిమూలపు సురేష్ దక్షిణ మధ్య రైల్వేలో ఐఆర్ఎస్ అధికారిగా పనిచేశారు. తర్వాత వీఆర్ఎస్ తీసుకుని రాజకీయాల్లోకి వచ్చారు. 2009 లో కాంగ్రెస్ తరుపున యర్రగొండపాలెం నుంచి పోటీ చేసి విజయం సాధించారు.

**మూడు సార్లు గెలిచినా...**

అనంతరం ఆదిమూలపు సురేషన్ వైసీపీలో చేరి జగన్ వెంట నడిచారు. జగన్ 2014 ఎన్నికల్లో ఆదిమూలపు సురేష్ ను సంతనూతలపాడు నియోజకవర్గం నుంచి పోటీ చేయించారు. అప్పుడు అధికారంలోకి రాలేదు. 23 మంది ఎమ్మెల్యేలు పార్టీని వీడి వెళ్లినప్పటికీ ఆదిమూలపు సురేష్ మాత్రం జగన్ చేతిని వదలలేదు. అదే సురేష్ కు బలంగా మారింది. 2019 ఎన్నికలకు వచ్చేసరికి సంతనూతలపాడు నుంచి ఆదిమూలపు సురేష్ ను మళ్లీ యర్రగొండపాలెంకు జగన్ షిఫ్ట్ చేశారు. సంతనూతలపాడులో గెలిచే అవకాశాలు లేవని సర్వే నివేదికలు రావడంతో ఆదిమూలపు సురేష్ ను తిరిగి యర్రగొండపాలెంకు పంపారు. అక్కడి నుంచి విజయం సాధించారు. జగన్ తొలి కేబినెట్ లో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. రెండున్నరేళ్ల తర్వాత జరిగిన మంత్రివర్గ విస్తరణలో ఆదిమూలపు సురేష్ ను జగన్ కేబినెట్ లో కొనసాగించారు. అయితే ఈసారి విద్యాశాఖ కాకుండా మున్సిపల్ శాఖకు మార్చారు.

**అధినాయకత్వం తలంటడంతో...**

తన సొంత జిల్లా అయిన కడపకు ఆయనను ఇన్ఛార్జి మంత్రిగానూ జగన్ నియమించారు. అలా ఆదిమూలపు సురేష్ కు జగన్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. అయితే 2024 ఎన్నికల్లో పోటీ చేసిన కొండపి నియోజకరవ్గానికి ఆదిమూలపు సురేష్ ఇష్టం లేకుండానే వెళ్లారు. అక్కడ ఓటమి పాలు కావడంతో అక్కడ క్యాడర్ కు కూడా అందుబాటులో లేరు. ఇక 2024 ఎన్నికల్లో యర్రగొండపాలెం నుంచి తాటిపర్తి చంద్రశేఖర్ వైసీపీ నుంచి గెలవడంతో అక్కడకు కూడా వెళ్లే పరిస్థితి లేదు. కానీ తనకు ఇష్టమైన యర్రగొండ పాలెంలో ఆదిమూలపు సురేష్ వేలు పెడుతుండటం, స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వర్గాన్ని తయారు చేయడంతో పార్టీ నాయకత్వం పిలిచి అక్షింతలు వేసిందట. ఈసారి సురేష్ ను మళ్లీ ఎక్కడకు షిఫ్ట్ చేస్తారో తెలియని పరిస్థితుల్లో ఆయన ఎటూ కాకుండా.. ఎవరికి కనపడకుండా హైదరాబాద్ కే పరిమితమయ్యారని తెలుస్తోంది.

# రాష్ట్రంలో కల్తీ మద్యం చావులకు చంద్రబాబే కారణం

- మొదటి పేజి తరువాయి

టీడీపీ మద్యం సిండికేట్ ముఠాలు తయారు చేస్తున్న కల్తీ మద్యం తాగి మద్యానికి అలవాటున్నవారు ఉన్నట్టుండి తీవ్ర అనారోగ్యం బారిన పడి ఏమైందో తెలుసుకునే లోపే మృత్యు కౌగిట్లోకి చేరిపోతున్నారు. ప్రమాదకర స్పిరిట్‌లో కారమిల్, రంగు నీళ్లు కలిపి బ్రాండెడ్ మద్యంగా విక్రయిస్తూ మందుబాబుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. రాష్ట్రంలో 3,396 ప్రైవేటు మద్యం దుకాణాలన్నీ టీడీపీ సిండికేట్ గుప్పిట్లోనే ఉన్నాయి. ఇక వాటికి అనుబంధంగా దాదాపు 75 వేల బెల్ట్ దుకాణాలను కూడా సిండికేట్ నిర్వహిస్తోంది. ఆ మద్యం దుకాణాలు, బెల్ట్ షాపుల్లో కల్తీ మద్యాన్ని బ్రాండెడ్ మద్యంగా విక్రయిస్తున్నారు. ఏసీ బ్లాక్, ఓల్డ్ అడ్మిరల్, ఎస్పీవై 999 తదితర బ్రాండెడ్ మద్యం పేరుతో కల్తీ మద్యాన్ని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. కల్తీ మద్యం తాగి ఇటీవల పలువురు హఠాత్తుగా తీవ్ర అనారోగ్యం బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. ఆ చావులకు టీడీపీ కల్తీ మద్యం సిండికేట్ కారణమన్న వాస్తవాన్ని చంద్రబాబు సర్కారు కప్పి పుచ్చుతోంది. కల్తీ మద్యం తయారీకి కీలకమైన స్పిరిట్‌ను అక్రమంగా సరఫరా చేస్తున్న టీడీపీ పెద్ద తలకాయల జోలికి ఎక్సైజ్ శాఖ వెళ్లకుండా సీఎం చంద్రబాబు అండగా ఉండి కాపాడుతున్నాడు. అనకాపల్లి, పశ్చిమ గోదావరి, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, అనంతపురం, వైఎస్సార్ కడప తదితర జిల్లాల్లో నిర్వహించిన దాడులతో కల్తీ మద్యం రాకెట్ దందా వెనుక టీడీపీ కీలక నేతలు, ప్రజాప్రతినిధుల కుటుంబాలే ఉన్నట్టు స్పష్టమైంది.

**రాష్ట్రంలో దాదాపు డజను కల్తీ మద్యం యూనిట్లు**

స్పిరిట్ కొనుగోలుపై కేంద్ర ప్రభుత్వం నుంచి నియంత్రణ ఉంటుంది. పరిశ్రమలు కూడా ఓ పరిమితికి మించి కొనుగోలు చేయకూడదు. అయితే కోవిడ్ వ్యాప్తి సమయంలో శానిటైజర్ల తయారీ కోసం ఆ పరిమితిని తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం కోవిడ్ పరిస్థితులు లేనప్పటికీ స్పిరిట్‌ను భారీగా కొనుగోలుకు అనుమతిస్తున్నారు. దీన్నే టీడీపీ మద్యం సిండికేట్ తమ దందాకు అవకాశంగా మలుచుకుని కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుల్లోని స్పిరిట్ తయారీ పరిశ్రమల నుంచి డిస్టిలరీల పేరిట అవసరానికి మించి భారీ ఎత్తున కొనుగోలు చేస్తున్నాయి. అలా సేకరించిన స్పిరిట్‌ను అక్రమంగా కల్తీ మద్యం యూనిట్లకు తరలిస్తున్నాయి. రెండు మూడు జిల్లాలకు ఒక యూనిట్ చొప్పున రాష్ట్రంలో దాదాపు డజను కల్తీ మద్యం యూనిట్లను నెలకొల్పి కల్తీ మద్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఏరులై పారిస్తున్నారు. యానాంతో పాటు పొరుగున ఉన్న కర్ణాటక, తమిళనాడుకు కూడా కల్తీ మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. టీడీపీ సిండికేట్ కి అధికారిక నెట్‌వర్క్ ఉండటంతో కల్తీ సరుకును యథేచ్ఛగా బ్రాండెడ్ మద్యంగా విక్రయిస్తున్నారు. ప్రతి మూడు బాటిల్స్‌లో ఒక కల్తీ మద్యం బాటిల్ ని విక్రయిస్తున్నారు. ఓల్డ్ అడ్మిరల్, ఏసీ బ్లాక్ విస్కీ, ఎస్పీవై 999 పేరుతో ఈ కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. మద్యం ప్రియుల ప్రాణాలను ఫణంగా పెట్టి టీడీపీ మద్యం సిండికేట్ ఒక్క ఏడాదిలో రూ.వేల కోట్ల దోపిడీని సాగించింది.

**ఏడాదిలోనే రూ.5,280 కోట్ల విలువైన కల్తీ మద్యం విక్రయం**

రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2024%–%25లో మద్యం అమ్మకాల ద్వారా రూ.28,500 కోట్ల ఆదాయం వచ్చి%శి%ది. 2025–26లో రూ.35 వేల కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం క్వార్టర్ బాటిళ్లలో మూడోవంతు కల్తీ మద్యం విక్రయించినట్లు అంచనా వేస్తున్నారు. ఆ ప్రకారం దాదాపు 48 కోట్ల క్వార్టర్ బాటిళ్ల మేర కల్తీ మద్యాన్ని విక్రయించారు. ఒక్కో క్వార్టర్ బాటిల్‌ను రూ.110 చొప్పున విక్రయిస్తున్నారు. ఈ లెక్కన ఒక్క ఏడాదిలోనే రూ.5,280 కోట్ల విలువైన కల్తీ మద్యాన్ని తాగించి సొమ్ము చేసుకున్నారు.

# పోలీసు రాజ్యమా?.. బాబు నియంతృత్వ రాజ్యమా?

- మొదటి పేజి తరువాయి

నిర్బంధం, వేధింపులు, తప్పుడు కేసులు కనిపిస్తున్నాయి. గుంటూరు మిర్చి యార్డ్ పర్యటన నుంచి బంగారుపాళ్యం పర్యటన.. దాకా ప్రతీసారి తప్పుడు కేసులు పెట్టారని మండిపడ్డారాయన.

గుంటూరు మిర్చియార్డులో రైతుల పరామర్శకు వెళ్లినప్పుడు ఒక కేసు నమోదు చేశారు

రామగిరిలో టీడీపీ గూండాల దాడిలో చనిపోయిన లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తే తోపుతుర్తి ప్రకాష్ రెడ్డి మీద అక్రమ కేసు పెట్టారు

పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్తే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్టు చేశారు

పల్నాడులో పోలీసు వేధింపులకు ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించటానికి వెళ్తే ఐదు కేసులు నమోదు చేశారు

131 మందికి నోటీసులు జారీ చేశారు, సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారు

తప్పుడు కేసులు, అరెస్టులు, మీడియా అసత్య కథనాలతో చంద్రబాబు ప్రశ్నించే గొంతుకలను అణగదొక్కే ప్రయత్నం చేయొచ్చు. కానీ, వేధింపులు ఎదురైనా సరే రాష్ట్రంలో ఉన్న ఏకైక ప్రతిపక్షంగా ప్రజల సమస్యలపై పోరాడుతూనే ఉంటాం అని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

# కుర్చీ దొరకడం అంత ఈజీ కాదు..

'మేం (రాజకీయ నాయకులు) కుర్చీ కోసం ఆరాటపడుతుంటే మీరు (అడ్వొకేట్లు) మాత్రం కుర్చీ ఖాళీగా ఉన్నా కూర్చోవడంలేదు' అంటూ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. కర్ణాటక ముఖ్యమంత్రి పీఠం కోసం కొంతకాలంగా వివాదం రేగుతున్న విషయం తెలిసిందే. డీకే శివకుమార్ సీఎం పదవిని ఆశిస్తుండగా.. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన సీటును వదులుకోవడానికి ఇష్టపడడంలేదు. ఈ విషయంపై ఇటీవల డీకే వర్గం ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలతో కర్ణాటక కాంగ్రెస్ లో దుమారం రేగుతోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కుదిరిన ఒప్పందం ప్రకారం త్వరలోనే ముఖ్యమంత్రి మార్పు జరుగుతుందని డీకే వర్గం నేతలు అంటున్నారు. అయితే, ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య స్పష్టం చేశారు.

ఈ వివాదం ఇలా కొనసాగుతుండగా తాజాగా శుక్రవారం బెంగళూరులో

అడ్వొకేట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కెంపెగౌడ జయంతి వేడుకలకు డీకే శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీకే మాట్లాడుతూ.. సభలో చాలా కుర్చీలు ఖాళీగానే ఉన్నప్పటికీ లాయర్ మిత్రులు కూర్చోవడంలేదని అన్నారు. కుర్చీ విలువ బహుశా మీకు తెలిసి ఉండకపోవచ్చని, ఖాళీగా కనిపిస్తే వెంటనే కూర్చోవాలని వ్యాఖ్యానించారు. తాము కుర్చీ కోసం ఎంతగానో ఆరాటపడతామని చెబుతూ మీరు మాత్రం ఇతరుల కోసం కుర్చీని త్యాగం చేస్తున్నారని చెప్పారు. దీంతో సభలో నవ్వులు విరిసాయి. కర్ణాటక సీఎం కుర్చీని దృష్టిలో పెట్టుకునే డీకే ఈ వ్యాఖ్యలు చేశారని స్పష్టంగా తెలిసిపోతోందంటూ రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# విదేశీ డిగ్రీలతో అప్పులపాలు కావొద్దు

- మొదటి పేజి తరువాయి

అప్పులు చేయవద్దని న్యాయ విద్యార్థులను మరియు వారి కుటుంబాలను ఆయన హెచ్చరించారు, భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని నొక్కి చెప్పారు. విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ అని, ఒకరి ప్రతిభ వారి పని ద్వారా నిరూపించుకోవాలని ఆయన అన్నారు. విదేశీ డిగ్రీల కోసం కుటుంబాలపై అప్పుల భారం మోపవద్దని ఆయన సూచించారు. న్యాయ వృత్తిలో అంకితభావం మరియు ప్రజాసేవ యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు.

ఇక, నేడు న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో హైలైట్ చేశారు, భారతదేశం వివిధ న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంటుందని, న్యాయవాదులు మరియు న్యాయసేవలో ఉన్నవారు అందరి మాటలను జాగ్రత్తగా వినడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో కృత్రిమ మేధస్సు (ఏఐ)ని ఉపయోగించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, దీనిని సరిగ్గా ఉపయోగించుకుంటే తీర్పులను వేగంగా అందించడంలో సహాయపడుతుందని సీజేఐ తెలిపారు.

# నా కుమారుడు అమెరికా ప్రెసిడెంట్ కావాలనేది నా కోరిక

- మొదటి పేజి తరువాయి

మస్క్ దగ్గర డబ్బు ఉంది, తనకు ఫాలోయింగ్ ఉందని అన్నారు. తన కుమారుడు అమెరికాలోనే పుట్టి పెరిగాడని... తన కుమారుడు అమెరికాకు ప్రెసిడెంట్ కావాలనేదే తన కోరిక అని చెప్పారు.యెమెన్ లో పని చేస్తున్న కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్షపైనా కేఏ పాల్ స్పందించారు. ఈ నెల 16న ఆమెకు శిక్షను అమలు చేయబోతున్నారు. తన వ్యాపార భాగస్వామి తలాల్ అబ్దో మెహదీని 2017లో ఆమె హత్య చేశారు. 2020లో ఆమెకు ఉరిశిక్ష విధించారు. ఫైనల్ అప్పీల్ 2023లో రిజెక్ట్ అయింది. ఆమెకు క్షమాభిక్షను ప్రసాదించాలని పాల్ కోరారు.

నిమిష ప్రియకు క్షమాభిక్ష పెట్టాలని యెమెన్ ప్రధానికి లేఖ రాశానని

పాల్ తెలిపారు. ప్రియ ఎన్నో కష్టాలు పడిందని... ఆమె బిజినెస్ పార్ట్ నర్ ఆమెకు నరకం చూపించాడని చెప్పారు. ఆయన నుంచి ఎలా తప్పించుకోవాలో అర్థం కాక ఆయనను హత్య చేసిందని... ఆమె చేసిన హత్యను ఖండిస్తున్నానని... కానీ, ఆమెకు క్షమాభిక్ష పెట్టాలని కోరారు. ఆమెకు క్షమాభిక్ష పెడితే యెమెన్ ప్రెసిడెంట్ ని నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేస్తామని చెప్పారు. యెమెన్ లో మహిళలకు రక్షణ లేదని విమర్శించారు.

# శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ

- మొదటి పేజి తరువాయి

**పెన్ పవర్ డెస్క్:**తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి భక్తులకు మెరుగైన సేవలను అందించేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపడుతోందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. టీటీడీలోని పలు విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈరోజు సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని ఆనం చెప్పారు. సీఎం ఆమోదం పొందిన తర్వాత ఆ నిర్ణయాలను అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 160 ఆలయాల్లో భక్తులకు దర్శనాన్ని సులభతరం చేశామని, నాణ్యమైన ప్రసాదాలను అందిస్తున్నామని చెప్పారు. 300 ఆలయాలకు ధూప, దీప, నైవేద్యాలకు నిధులు మంజూరు చేశామని తెలిపారు. 200కు పైగా ఆలయాల పునర్నిర్మాణం కోసం కామన్ వెల్ఫేర్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేశామని వెల్లడించారు.

# సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

- మొదటి పేజి తరువాయి

అధికారులకు విజయసాయి సమాచా రం అందించారు. తనకు ముందుగా నిర్ణయిం చుకున్న కార్యక్రమాలు ఉన్నందువల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని... విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానని చెప్పారు. ఈ కేసుకు సంబంధించి ఏప్రిల్ 18న విజయసాయి తొలిసారి సిట్ విచారణకు హాజరయ్యారు. ఆ సందర్భంగా కుంభకోణంలో కీలక సూత్రధారులు, పాత్రధారుల పేర్లను ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ కేసులో మొత్తం 11 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరంతా ప్రస్తుతం రిమాండ్ లో ఉన్నారు. మరోవైపు, ఈ ఉదయం విజయసాయి చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. ఎవరైతే కర్మను చేస్తారో వారు అనుభవించక తప్పదు అనేవిధంగా భగవద్గీత శ్లోకాన్ని ఆయన పోస్ట్ చేశారు.

## అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు

- మొదటి పేజి తరువాయి

విజయవాడలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీఓఏ) అధికారులతో భేటీ అయిన షర్మిల, విద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆమె ఎక్స్ లో స్పందించారు. "కడప వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన సీఓఏ అధికారులను విజయవాడలో కలవడం జరిగింది. గత ప్రభుత్వ హయంలో సీఓఏ అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేశారు. ఇప్పుడు విద్యార్థులకు సర్టిఫికెట్లు రావడం లేదు. వందలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. సీఓఏ అనుమతులు లేకుండా లైసెన్సులు రావడం లేదు. విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ విద్యార్థుల కష్టాలు నేను ప్రత్యక్షంగా చూశా. ఆనాడు అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు. ఈ తప్పు సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది. రెండేళ్లుగా విద్యార్థులు పోరాటం చేస్తున్నా ఫలితం లేదు. వెంటనే సీఓఏ అనుమతులు తీసుకొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాం. ఢిల్లీ స్థాయిలో సీఓఏను కలుస్తాం అని హెచ్చరించాం. ఒక నెల గడువు ఇచ్చాం. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ తప్పును సరిద్దుతున్నాం అని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో వైఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీకి వెళతామని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

## "చీకట్లో" వ్యాఖ్యల ఫలితం... పేర్ని నానిపై కేసు నమోదు

- మొదటి పేజి తరువాయి

కనపర్తి శ్రీనివాసరావు ఈ వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. పేర్ని నాని వ్యాఖ్యలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆరోపించారు. పేర్ని నాని తన ప్రసంగంలో, "రప్పా రప్పా అని కేకలు వేయడం కాదు... చీకట్లో కన్ను కొడితే పని అయిపోవాలి. ఏదైనా చేయాలంటే నిశ్శబ్దంగా చేయండి, అరవకండి" అని అన్నారు. ఈ వ్యాఖ్యలను రహస్యంగా రాజకీయ హింసకు ప్రోత్సాహించేలా ఉన్నాయని టీడీపీ నాయకులు ఆరోపించారు. ఈ ప్రసంగం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అవనిగడ్డ నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ ఉద్రిక్తతలను పెంచి, హింసను రెచ్చగొట్టే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. కనపర్తి శ్రీనివాసరావు తన ఫిర్యాదులో పేర్ని నానిని 'రైస్ స్కామ్‌స్టర్'గా పేర్కొన్నారు, ఆయన వ్యాఖ్యలు సమాజంలో అరాచకాన్ని సృష్టించవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కేసులో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

## జగన్ మనసులోని మాటలనే పేర్ని నాని, ప్రసన్న మాట్లాడుతున్నారు

- మొదటి పేజి తరువాయి

తాజాగా పేర్ని నాని కూడా అలాంటి వ్యాఖ్యలే చేస్తున్నారని... ఏదైనా చేయాలంటే చీకట్లో కన్నుకొడితే అయిపోవాలని కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. సొంత పార్టీ కార్యకర్త సింగయ్యను కారుతో తొక్కించిన జగన్... ఆ తప్పును కప్పిపుచ్చేందుకు సింగయ్య భార్యను బెదిరించి తప్పుడు ప్రకటన ఇప్పించారని దేవినేని అన్నారు. సోదరి వరుస అయ్యే మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పట్ల ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను జగన్ ఖండించకుండా సమర్థించారని మండిపడ్డారు. జగన్ మనసులోని మాటలనే పేర్ని నాని, ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతున్నారని అన్నారు. కర్మఫలం అంటూ విజయసాయిరెడ్డి భగవద్గీత శ్లోకాలు వల్లిస్తున్నారని.... నీ దగ్గర పని చేసిన అధికారులే సిట్ విచారణలో నీ గుట్టు విప్పుతున్నారని దేవినేని ఉమా అన్నారు.

## ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

- మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం– బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరపనున్నారు. జులై 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు.జులై 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు.

# అభివృద్ధిలో కాదు డ్రగ్స్ లో వైజాగ్ అంతర్జాతీయ స్థాయికి

- గంజాయి పై ఉక్కుపాదం అని భారీ డైలాగులు
- ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజం.
- కూటమి పాలన పట్ల ఏ వర్గమూ సంతృప్తిగా లేదు
- రైతులను దండుపాళ్యం గ్యాంగ్ అనడం అత్యంత దుర్మార్గం
- మంత్రుల దోపిడీపై కేబినెట్ లో చర్చ
- అధినాయకుల అవినీతి దారిలోనే మంత్రులు కూడా బొత్స సత్యనారాయణ ఆగ్రహం
- జగన్మోహన్ రెడ్డి పర్యటన తర్వాతే కదిలిన ప్రభుత్వం
- మిర్చీ, పొగాకు, మామిడి ఇలా ప్రతి రైతుకూ అన్యాయమే
- గంజాయి పై ఉక్కుపాదం అని భారీ డైలాగులు
- అభివృద్ధిలో కాదు డ్రగ్స్ లో వైజాగ్ అంతర్జాతీయ స్థాయికి
- కూటమి పాలన నిర్వాకంపై బొత్స తీవ్ర ఆక్షేపణ



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం: జులై 12** :కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రంలో అన్ని రంగాలు అస్తవ్యస్త మయ్యాయని శాసనమండలి విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది కూటమి పాలనలో రాష్ట్రం అల్లకల్లోలం కాగా అరాచకర పాలన సాగుతోం దని ఆయన మండిపడ్డారు. విశాఖపట్నం లోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఏ వర్గమూ ఈ పాలన పట్ల సంతృప్తిగా లేరని తేల్చి చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా రైతులు సంపాదించుకున్న సంపద అంతా ఆవిరైపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్పష్టం చేశారు. మాటలు తప్ప ప్రభుత్వం నుంచి వీసమెత్తు సాయం కూడా అన్నదాతలకు అందకపోగా, రైతులను అత్యంత అసభ్యకరంగా, హేళన చేస్తూ దండుపాళ్యం బ్యాచ్ అంటూ మాట్లాడ డంపై బొత్స తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. ఇంకా ఆయనేమన్నారంటే, రైతు సమస్యలపై వైయ స్సార్సీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడి నప్పుడే ప్రభుత్వానికి రైతుల గుర్తుకు వస్తున్నా రు. కానీ అప్పటికే ఆలస్యం కావడంతో చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న తరహాలో ఉంటుంది. చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల ను జగన్మోహన్ రెడ్డి పరామర్శకు వెళ్తే అప్పుడు రైతుల తరపున ఢిల్లీకి వెళ్లాలన్న విషయం చంద్రబాబుకు వారి మంత్రులకు తెలిసింది. అప్పుడు ఉరుకులు పరుగులు పెడుతూనే. సీజన్ అయిన తర్వాత ఇప్పుడు ఎందుకు రావడం అని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. అంతా అయిపోతే మరి మీరు ఎందుకు ఢిల్లీకి పరుగు లు పెడుతున్నారు. రూ.4 సపోర్టింగ్ ప్రైస్ 2,3 లక్షల టన్నులు కొన్నామన్నారు. ఎవరికిచ్చారో చెప్పండి. ఆ పేరుతో మీరు మీ కార్యకర్తలు దోచుకుంటున్నారు. పొగాకు రైతుల విషయంలో కూడా మేం పరామర్శకు వెళ్లిన తర్వాత ఢిల్లీకి వెళ్లారు. అదే విధంగా మేం మా పార్టీ అధ్యక్షుడు మిర్చియార్డుకు వెళ్లిన తర్వాత మరలా ఢిల్లీకి వెళ్లారు. మద్దతు ధర ఇస్తాం.రూ.11 వేలకు టన్ను కొంటామని ప్రకటించి..ఒక కిలో కూడా కొనుగోలు చేయలేదు. కోకో,ఆక్వా ఇలా అన్ని రకాల పంటలకు ధర లేదు.దోపిడీని మీరే అంగీకరిస్తున్నారు.మంత్రులు ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని కేబినెట్ లో ముఖ్యమంత్రే మాట్లాడుతున్నారన్న వార్తలు పత్రికల్లో చూస్తున్నాం. మేం స్పష్టంగా చెబుతున్నాం. యథా రాజా తథా ప్రజా అన్నట్టు రాజు ఏ రకంగా దోపిడీ చేస్తున్నారో మంత్రులు కూడా అలాగే ఉంటారు. అధినాయకత్వం ఎందుకు దోపిడీని అరికట్టలేకపోతుంది. ఇసుక, మట్టి, మద్యం దోపిడీ, ఖాళీ జాగా కనిపిస్తే కబ్జాలకు తెరతీస్తున్నారు. ఇదంతా కేవలం ఏడాకి కాలంలోనే జరుగుతోంది. కానీ ప్రభుత్వంలో ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులు నీతిగా ఉన్నట్టు.కిందనున్న మంత్రులు దోచుకుంటున్న ట్టు వాళ్ల అనుకూల మీడియాలో చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రకమైన దోపిడీపై విపక్షపార్టీగా తీవ్ర ఆక్షేపన వ్యక్తం చేస్తున్నాం. మీ కూటమి నేతల మాయమాటలు విని ప్రజలు మోసపోయారు.అభివృద్ధిలో కాదు డ్రగ్స్ లో వైజాగ్ అంతర్జాతీయ నగరం.మేం అధికారం లోకి వస్తే గంజాయి పై ఉక్కుపాదం, తీవ్ర చర్యలు అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పారు. చేతలు శూన్యం కాగా.. గంజాయికి తోడు గతంలో కనీవినీ ఎరగని విధంగా విశాఖప ట్నంలో ఇప్పుడు డ్రగ్స్ సంస్కృతి కూడా ప్రవేశించింది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం నుంచి చర్యలు మాత్రం శూన్యం. నిందితులు విషయంలో పోలీసులు సైతం రోజుకొక మాట చెబుతున్నారు. విశాఖపట్నం నగరాన్ని అభివృద్ధి బదులు డ్రగ్స్ లో అంతర్జాతీయ నగరంగా కూటమి పాలకులు మార్చారు. గుంటూరులో మా పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పర్యటనలో వాహనం కింద వ్యక్తి పడిన విషయంలో జిల్లా ఎస్పీ ఏ విధంగా ముందొక మాట తర్వాత మరోమాట చెప్పినట్లే ఇక్కడ కూడా అలాగే మాట మారుస్తున్నారు. అన్ని రంగాల్లో విఫలమైన కూటమి పాలనరాష్ట్రం లో గతంలో ఎప్పుడూ కనీవినీ ఎరుగని రీతిలో చిన్నారుల హత్యలు, మహిళలపై అకృత్యాలు, అత్యాచారాలు, దాడులకు ప్రధాన కారణం పోలీస్ వ్యవస్థపై గౌరవం, భయం లేకపోవడం. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలే వీటికి కారణాలుగా నిలుస్తున్నాయి. టీడీఆర్ బాండ్లు ఇష్టారాజ్యంగా జారీ చేయడంతో పాటు ప్రభుత్వం చేస్తున్న అక్రమాలపై అన్ని పత్రికల్లోనూ వార్తలు వచ్చాయి. మరి పాలన ఎక్కడ ఉంది. గతంలో ఇదే టీడీఆర్ బాండ్లు ఇష్టారీతిన జారీ చేసుకున్నారని టీడీపీ మీడియాలో గగ్గోలు పెట్టింది. ఏడాదిగా మీరే అధికారంలో ఉన్నారు కదా వారి పేర్లు చెప్పొచ్చు కదా. విచారణ చేసి తప్పు చేసిన వారిని శిక్షించండి. గతంలో మా హయాంలో నిలుపుదల చేసిన బాండ్లనే మీరు మరలా ఇప్పుడు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అంటే కేవలం బురద జల్లడానికే మీరు ఆ ఆరోపణలు చేశారు. విశాఖ భూముల వ్యవహారంపై వేసిన సిట్ రిపోర్టును బయట పెట్టమని నేను గతంలో కూడా లేఖ రాశాను. కారణం ప్రభుత్వ డొల్లతనం. ఏడాదిగా రాష్ట్రంలో పాలన సాగడం లేదు. ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. సింహాచలంలో చందనోత్సవంలో గోడకూలి ఏడుగురు చనిపోగా... ఇప్పుడు సింహాచలం గిరి ప్రదక్షిణ కంటే ముందు షెడ్డు కూలిపోయిం ది. కేవలం కాసుల కోసం కక్కుర్తి వల్లే ఇలాంటి తప్పిదాలు జరుగుతున్నాయి.పెరిగిన అప్పులు తగ్గిన ఆదాయాలు ఇచ్చిన వాగ్దానాలకు నెరవేర్చడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. రూ.1.50 లక్షల కోట్లకు పైగా అప్పు చేసిన సొమ్ము ఏం చేశారో తెలియడం లేదు. ఒక్క పెన్షన్ తప్ప జగన్మోహన్ రెడ్డి తరహాలో ఏ పథకమూ అమలు చేయలేదు. అయినా అప్పులు చేసిన డబ్బులు ఏమయ్యాయో తెలియడం లేదు. ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు మాత్రం గడప దాటడం లేదు. పీ-4 కార్యక్రమమేంటో ఎవరికీ అర్ధం కాదు. మిగిలిన రాష్ట్రాల కంటే మన రాష్ట్ర ఆదాయాలు గణనీయంగా తగ్గిపోయా యి. కారణం ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయిం ది. జీడీపీ పెరగాలంటే.. అన్ని రంగాల్లో ప్రగతి, ప్రజల ఆదాయాలు పెరగాలి. కానీ అలా జరగడం లేదు. దీంతో ఆంధ్రప్రదేశ్ దాదాపు అన్ని రాష్ట్రాల కంటే వెనుకబడింది. రాష్ట్రం పరిస్థితి ఎలా ఉందో ప్రజల దగ్గరకి వెళ్ళి అడిగితే చెప్తారు.ఏపీఎండీసీ బాండ్ల జారీ ప్రభుత్వ తప్పదమే.ఏపీఎండీసీ బాండ్ల జారీలో ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవ హరించింది. ఈ వ్యవహారంలో నిబంధలనకు అనుగుణంగా వ్యవహరించలేదు. దీనిపై పార్టీ తరపున కోర్టులో కూడా పోరాడుతున్నాం. ప్రతిపక్షంగా మేం కచ్చితంగా దీనిపై ప్రశ్నిస్తాం. ఏపీబెవరేజెస్ కార్పొరేషన్ లో మా హయాంలో రుణాల కోసం వెళ్తే.. అప్పుడు టీడీపీ కోర్టుకు వెళ్తే... మేం సక్రమంగా వ్యవహరించామని కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. కానీ ఇప్పుడు మీరు ఏపీఎండీసీ బాండ్ల జారీలో నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిందని ప్రశ్నిస్తే.దేశద్రోహం అంటున్నారు.కానీ మీరు చేసిందే దేశద్రోహం. చంద్రబాబు పాలనలో డొల్లతనం నాడు నేడు లాంటి గొప్ప కార్యక్రమా న్ని రాజకీయ కారణాలతో నిలిపివేశారు. నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయన కుమారుడు ఆ నాడు నేడు ద్వారా బాగు చేసిన స్కూళ్లోనే కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కాలంలో అనకాపల్లి, కోనసీమ, అనంతపురం జిల్లాల్లో వరుసగా అధికార పార్టీ అండదండలతో కల్తీ మద్యం తయారు చేసి ప్రభుత్వ ఖజానాకు గండికొట్టడం చూశాం. ప్రశ్నిస్తే దేశద్రోహం కేసు పెడతామంటున్నారు. ప్రభుత్వం తీరు ఆడలేక మద్దెలని ఓడిపొమ్మన్నట్టు తయారైంది. యోగాడే కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ రికార్డు కోసం రూ.300 కోట్లతో అట్టహాసంగా నిర్వహించారు. దానివల్ల వైజాగ్ కు వచ్చిన అదనపు ప్రయోజనం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించాం. ప్రభుత్వ పెద్దలు అధికారులను పనిచేయనివ్వకుండా ప్రచార ఆర్భాటంతో వ్యవహరిస్తున్నారు. పాలన పూర్తిగా పడకేసిం ది, డొల్లతనం కనిపిస్తోంది. కావాలంటే మీ ప్రజా ప్రతినిధులను ప్రజల దగ్గరకు వెళ్లి చూడమనం డి. మీకే వాస్తవాలు బోధపడతాయి. అలా కాకుండా కక్ష రాజకీయాలకు పాల్పడుతూ ప్రజలను గాలికొదిలేశారు. సామాన్యులకు ఐదువేళ్లు నోట్లోకి వెళ్లడమే గగనమైందని బొత్స సత్యనారాయణ కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు.

# పెన్ పవర్ ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# పదహారేళ్ల తర్వాత కమిటీ సమావేశాలు







- పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్
- ప్రభుత్వ రంగ సంస్థలను పటిష్టంచేసే దిశగా సూచనలు చేస్తాం
- కమిటీపై అధికారుల్లో పూర్తిస్థాయి అవగాహన ఏర్పడాలి
- పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్
- రెండో రోజు ఆరు ప్రభుత్వ రంగసంస్థలపై కమిటీ సమీక్ష
- విశాఖ పర్యటనలో 12 ప్రభుత్వ సంస్థలపై సమీక్షించిన కమిటీ
- పదహారేళ్ల తర్వాత కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి : ఛైర్మన్ కూన రవికుమార్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 12.** :రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలను పటిష్టపర చడమే లక్ష్యంగా అవసరమైన సూచనలను ప్రభుత్వానికి చేస్తామని ఏ.పి.లెజిస్లేచర్ కు చెందిన పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని ప్రభుత్వ రంగసంస్థలు కొన్నేళ్లుగా తమ సంస్థల ఆడిట్ నివేదికలను, వార్షిక నివేదికలను అసెం బ్లీకి సమర్పించడం లేదనే విషయాన్ని తమ కమిటీ సమీక్షలో గుర్తించామన్నారు. రెండు రోజులపాటు విశాఖపట్నంలో జరిపిన పర్యట నలో 12 సంస్థల కార్యకలాపాలపై సమీక్షించి వాటి పనితీరు, నిర్వహణ, ఆయా సంస్థల ఆడిట్ గురించి తెలుసుకున్నామని తెలిపారు. ప్రతి సంస్థ తమ కార్యక్రమాలను ప్రతి ఏటా ఆడిట్ చేయించి ఆ నివేదికలను తదుపరి సంవత్సరంలో అసెంబ్లీకి సమర్పించాల్సి వుంటుందన్నారు. పబ్లిక్ అండర్ టేకింంగ్స్ కమిటీ సమావేశాలు 2009 తర్వాత ఇప్పుడే జరుగుతున్నాయని చెప్పారు. తమ కమిటీ మొదటి సమావేశాన్ని తిరుపతిలో నిర్వహిం చామని తదుపరి సమావేశం అమరావతిలో ప్రభుత్వ రంగసంస్థల అత్యున్నత స్థాయి అధికారులతో నిర్వహిస్తామన్నారు.జిల్లాలో రెండు రోజులపాటు ప్రభుత్వరంగ సంస్థల ఉన్నతాధికారులతో పూర్తిస్థాయిలో సమీక్షలు జరిపిన కమిటీ తమ సమీక్షల్లో గుర్తించిన అంశాలను శనివారం కలెక్టర్ కార్యాలయంలో కమిటీ సభ్యులు నడికుదిటి ఈశ్వరరావు, వర్ల కుమార్ రాజాలతో కలసి నిర్వహించిన పత్రికా, మీడియా సమావేశంలో కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సంస్థలు తమ అంతర్గత ఆడిట్ నిర్వహించి తదుపరి ఏ.జి. ఆడిట్ జరిపించి ఆ నివేదికలను ఉభయ సభలకు సమర్పించాల్సి వుంటుందన్నారు. తమ కమిటీ జరిపిన సమీక్షల సందర్భంగా గిరిజన సహకారసంస్థ గత పదేళ్లుగా, మెడ్‌టెక్ జోన్, మెడ్‌వ్యాలీ, ఏప్పరెల్ పార్క్ తదితర సంస్థలు ఆరేళ్లుగా, ఆర్టీసీ ఐదేళ్లుగా, పర్యాటక సంస్థ, గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ నాలుగేళ్లుగా ఆడిట్ నివేదికలను సమర్పించలేదని గుర్తించామ న్నారు. రాష్ట్రంలో 178 ప్రభుత్వరంగ సంస్థలు వున్నాయని, ఈ సంస్థలన్నింటి కార్యకలాపాలపై తమ కమిటీ సమీక్షిస్తుందని ఛైర్మన్ కూన రవికుమార్ చెప్పారు. ఈ కమిటీపై అధికారుల్లో సరైన అవగాహన లేని కారణంగా తమ కమిటీకి అవసరమైన ఆడిట్ నివేదికలు, వార్షిక నివేదిక లు తదితర పూర్తి సమాచారం అందజేయలేక పోయారని చెప్పారు. ఆయా ప్రభుత్వ రంగసం స్థల నుంచి పూర్తి సమాచారాన్ని రప్పించేందుకు అమరావతిలో రాష్ట్ర స్థాయిలో మరో సమావే శాన్ని నిర్వహిస్తామన్నారు.ప్రభుత్వరంగ సంస్థల పనితీరు, వాటి సామర్థ్యం, వాటికున్న ఆస్తులు, అప్పులు, వాటి వార్షిక నివేదికలు తదితర అన్ని అంశాలను తమ కమిటీ పరిశీలన, సమీక్ష చేస్తుందన్నారు. అన్ని సంస్థలు ఏ.జి. ఆడిట్ నిర్వహించిన తర్వాత సంబంధిత ఆడిట్‌లో వ్యక్తమైన అభ్యంతరాలను పరిష్కరించి తదుపరి నివేదికలను అసెంబ్లీకి సమర్పించాల్సి వుంటుందన్నారు.రెండో రోజు ఆరు సంస్థలపై కమిటీ సమీక్ష జిల్లాలో పర్యటిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ రంగసంస్థల కమిటీ శనివారం రెండో రోజు కలెక్టర్ కార్యాలయంలో మరో ఆరు ప్రభుత్వ సంస్థలపై సమీక్షించింది. తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఏ.పి.మెడ్ వ్యాలీ, బయో వ్యాలీ, గిరిజన సహకార సంస్థ, ఏప్పారెల్ పార్కు, ఆర్టీసీ తదితర సంస్థ కార్యకలాపాలు, ఆర్థిక నివేదికలపై కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ ఆధ్వర్యంలో సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ ఐజాక్ బాషా, కమిటీ సభ్యులుగా వున్న శాసనసభ్యులు నడికుదిటి ఈశ్వరరావు, ఆర్.వి.ఎస్.కె.కె. రంగారావు, అయితాబత్తుల ఆనందరావు, గిడ్డి సత్యనారాయణ, వర్ల కుమార్ రాజా తదితరు లతో కలసి సమీక్షించారు. ఉదయం తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్షించారు. సంస్థ సి.ఎం.డి ఇమ్మడి పృథ్వీ తేజ్ తమ సంస్థ కార్యకలాపాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కమిటీకి వివరించారు. విద్యుత్ సంస్థ సమస్యలపై కమిటీ సభ్యులు ఆరా తీశారు. తమ సంస్థలో లైన్‌మెన్లు, ఏ.ఇ.ల కొరత అధికంగా వుందని దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే రిక్రూట్‌మెంట్ కు అవకాశం కల్పించాల్సి వుం దని తెలిపారు. తమ సంస్థ పరిధిలో 1200 కు పైగా లైన్‌మెన్ల పోస్టులు ఖాళీలు వున్నాయని, 276 ఏ.ఇ. పోస్టుల ఖాళీలు వున్నట్టు సి.ఎం.డి. చెప్పారు. అనంతరం మెడ్ వ్యాలీపై సంస్థ సి.ఇ.ఓ. దిలీప్ కుమార్ చేకూరి, బయో వ్యాలీపై సి.ఇ.ఓ. డా.సుశీల, గిరిజన సహకార సంస్థపై జి.ఎం. సంధ్యారాణి, ఏప్పరెల్ పార్కుపై చేనేత జౌళిశాఖ ఏ.డి. మురళీకృష్ణ తదితరులు వివ రించారు. ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. సంస్థ తరపున జోనల్ అధికారి అయిన ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ హాజరుకాకపోవడంపై అసంతృప్తి వ్యక్తంచేస్తూ తదుపరి సమావేశానికి ఇ.డి. హాజరు కావలసి వుంటుందని ఛైర్మన్ రవికుమార్ స్పష్టంచేశారు.

సమావేశంలో కమిటీ సంయుక్త కార్యదర్శి పి.వి.సుబ్బారెడ్డి, వి.ఎం.ఆర్.డి.ఏ సంయుక్త కమిషనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న కమిటీ సభ్యులు రాష్ట్ర పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్, సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి శనివారం సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు. ఆలయ డిప్యూటీ ఇ.ఓ. వారికి స్వాగతం పలుకగా, అర్చకులు వారికి ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.




# ఉపాధి హామీ పథకం కూలీల డబ్బులు తక్షణమే చెల్లించాలి

## ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్.

**చింతపల్లి పెన్ పవర్ జూలై 12:**-ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన బకాయి డబ్బులను వెంటనే చెల్లించాలని గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని లోతు గడ్డ పంచాయతీ ,తూర్తుంపాడు గ్రామాన్ని ఆయన సందర్శించి, గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చిరంజీవితో మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేసి నాలుగు నెలలు గడుస్తున్నా, ఏ ఒక్కరికి ఉపాధి హామీ డబ్బులు రాలేదని వాపోయారన్నారు. ఒక్కొక్కరికి ఎనిమిది వారాల ఉపాధి కూలీల డబ్బులు రావాలని వారు తెలిపారు అన్నారు. పనిచేసిన కూలీలకు చట్ట ప్రకారం 15 రోజుల్లోగా కూలీ డబ్బులు చెల్లించాలని, కానీ నెలలు గడుస్తున్నప్పటికీ కూలీలకు డబ్బులు సకాలంలో చెల్లించక పోవడం వలన ఉపాధి హామీ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదని అన్నారు. ఆనాటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం తెస్తే నేటి బిజెపి కూటమి ప్రభుత్వం ఆ పథకాన్ని నేరుగా చెయ్ కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు రావలసిన బకాయి సొమ్మును వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఉపాధి కూలీలతో ఉద్యమాలు చేయడం తప్పదని అన్నారు. ఉపాధి కూలీలకు ఒకరోజు కూలి 600 రూపాయలు చేయాలని 200 రోజులు పని దినాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పని చేసే ప్రదేశంలో మెడికల్ కిట్ మరియు కూలీలు సేదతీరడానికి టెంటు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి కూలీలకు గుణపాలు పారలు ఇవ్వాలన్నారు ఉపాధి కూలీల సొమ్ము చింతపల్లి మండలం లో కోటి రూపాయల పైగా ఉండవచ్చునని ఇప్పటికైనా సకాలంలో చెల్లించకపోతే ఉద్యమాలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు మజ్జి రాంబాబు, ఉపాధి కూలీలు కొర్రరాజేంద్ర , గమ్మెలు సన్యాసిరావు, పాంగి భాస్కరరావు, కొర్ర సూరిబాబు, కొర్ర నాగేంద్ర పాల్గొన్నారు.



# వేరుశనగ ధరను కోళ్ళగొట్టిన సిండికేట్ వ్యాపారులు.

- వేరు శనగ రైతులకు. గిట్టుబాటు ధర కల్పించాలి.. ఆదివాసీ గిరిజన సంఘం కార్యదర్శి తాపుల కృష్ణా రావు





**హుకుంపేట పెన్ పవర్ జూలై 12:**అల్లూరి జిల్లా హుకుంపేట వారపు సంతలో..గిట్టుబాటు ధర లేకా వేరు శనగ రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు,శనివారం సంతకు వేరు శనగ. బస్తా కు కేవలం రూ 800ల రూపాయలకు అడగడం తో .రైతులు తీవ్ర ఆవేదన చెందారు. హుకుంపేట గిరిజన సంఘం అధ్యక్షుడు తాపూల కృష్ణా రావు రైతుల వద్దకు వెళ్ళి...ధరలు అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం నాడు 1900 ఉన్న బస్తా రేటు, వ్యాపారులు సిండికేటు గా మారి,రైతుల్ని నిండా ముంచి, నచ్చిన ధరకు కొంటున్నారు. అని ఆయన అన్నారు.సంతకు తెచ్చిన పంట ఊరు కు తిరిగి తీసుకు వెళ్ళలేక మరియు అమ్ముకోలేక. కన్నీరు..మున్నీరయ్యారూ. ప్రభుత్వం దృష్టి సారించి వేరు శనగ రైతులకు గిట్టుబాటు ఇవ్వాలని,ప్రైవేటు వ్యాపారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైస్ ఎంపీపీ సు కొండల రావు మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు గిట్టుబాటు ధరలు,ధరల నియంత్రణ కు 3వేలు కోట్లు కేటాయించి,ఆదుకుంటామని హామీ ఇచ్చి. ఇప్పుడు రైతులను. ప్రభుత్వం మరిచిపోయిందని ఆయన అన్నారు. శనగ కాయలు. ప్రభుత్వం రేఖ జి జి సి కానీ.కొనుగోలు చేసి, ప్రభుత్వం స్కూల్స్ సరఫరా చేస్తున్న. మధ్యాహ్న భోజనం చక్కిలకు .వేరు శనగలు ఉపయోగించాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు .ఈ కార్యక్రమంలో .డీ సంపంగి పుట్టు.రైతులు కృష్ణబాబు,భాస్కర్ రావు,కొండబాబు,గణేష్,
సీతన్న,సతీష్, సత్తిబాబు,శుక్రన్న, డోంబు,రామన్న, తదితర రైతులు పాల్గొన్నారు.

# చింతలవాడ నుంచి కొండపల్లి వరకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 12:**అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలం, జర్రెల పంచాయతీ పరిధిలోని చింతలవాడ నుంచి కొండపల్లి గ్రామం వరకు నూతన బీటీ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ నాగరాజు,ఎంపీటీసీ లోవ కుమారి మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి పీసా, పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు చిక్కుడు అశోక్ పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ, “కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చుతూ గ్రామాల అభివృద్ధికి పూనుకుంటోంది. రాబోయే ఐదు సంవత్సరాల్లో అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలపై దృష్టిసారించనున్నది” అని తెలిపారు.కార్యక్రమంలో సాయిగాయత్రి మంత్రోచ్ఛారణ మధ్య నాయకులు టెంకాయలు కొట్టి భూమి పూజ నిర్వహించారు. గ్రామంలో రహదారుల నిర్మాణం మరింత విస్తరించాలంటే నాయకులంతా సమన్వయంతో పని చేయాలని, గ్రామాల్లోని సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ లోవ కుమారి, విష్ణుమూర్తి, పంచాయతీ టిడిపి అధ్యక్షులు ముర్ల సంతో కొండబాబు, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబం-మార్గదర్శి ప్రైవేటు హా స్పిటల్స్ యాజమాన్యం వారితో పి 4 సమావేశం





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జులై 12 :**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు బిల్ జంక్షన్ సమావేశ మందిరం, విశాఖ పట్నం నందు జిల్లాలో గల అన్ని ప్రైవేటు హా స్పిటల్స్ యాజమాన్యం వారితో మరియు ఇం డియన్ మెడికల్ అసోసియేషన్, ఆంధ్ర మెడికల్ కళాశాల ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్, నవర తన్ చారిటబుల్ ట్రస్ట్ (వరుణ్ గ్రూప్), శంకర్ ఫౌండేషన్ మొదలగు ప్రతినిదులతో పి 4 సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశం లో డా.పి. జగదీశ్వర రావు వారు మాట్లాడుతూ పబ్లిక్, ప్రైవేటు, పీపుల్ పార్టనర్షిప్ (పి 4) సంబంధించి బంగారు కుటుంబం-మార్గదర్శి అంటే ఏమిటి అని వాటి గురించి వివరించారు. మరియు ప్రతీ ఆసుపత్రి నుండి కనీసం 5 గురు మార్గదర్శిలు ఉండేలా గుర్తించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి వారి కార్యాలయానికి పంపించాలని విపు లంగా తెలియచేశారు.ఈ సమావేశం నందు డా.మురళి మోహన్, ఐ యం ఎ ప్రెసిడెంట్ వారు మాట్లాడుతూ తప్పనిసరిగా ఈ %గా%4 కు సంబంధించి మార్గదర్శి లను గుర్తించి పంపి స్తామని మా అసోసియేషన్ తరపున పూర్తి సహకారం ఉంటుందని తెలియచేశారు. తదుపరి డా.జె.సరోజిని, ఆంధ్ర మెడికల్ కళాశాల ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ మా అసోసియేషన్ తరపున సహకరిస్తామని తెలిపారు. డా.కె.అప్పారావు, జిల్లా సమన్వయకర్త, ఎన్టీఆర్ వైద్య సేవ వారు మాట్లాడుతూ మార్గదర్శి ల వివరాలు త్వరలో అందరూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి అందజేయాలని వీరి ద్వారా బంగారు కుటుంబాలకు సేవలు అందించడం జరుగుతుందని వివరంగా తెలియచేసారు.
అదేవిధంగా డా.క ళ్యాణ్ ప్రసాద్, లయన్స్ కాన్సర్ హాస్పిటల్ మరియు డా.ధవళ భాస్కర్, సూర్య హాస్పిటల్ వారి ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యం వారి తరపున కిమ్స్ ఐకాన్ తరపున పార్ధ సారది లైజన్ అధికారి, రెయిన్బో హాస్పిటల్ డా.వినీత్ వారు మాట్లాడుతూ ప్రైవేటు హాస్పిటల్స్ వారు అందరు సాధ్యమైనంత వరకు పి 4 సమావేశ మునకు సహకరించి ప్రోగ్రాం ను విజయవంతం చేయవలసిందిగా కోరారు.
ఈ సమావేశం నందు జిల్లా ప్రోగ్రాం అధికారులు మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎన్టీఆర్ వైద్య సేవ సిబ్బంది, ప్రైవేటు ఆసుపత్రుల యా జమాన్యం తదితరులు పాల్గొన్నారు.చివరగా బి.నాగేశ్వర, జిల్లా విద్య మరియు ప్రచారణ అధికారి వారు సమావేశమునకు హాజరైన వారందరికీ ధన్యవాదములు తెలియచేస్తూ సమావేశాన్ని ముగించారు.

# ఆరిలోవ జె ఎన్ ఎన్ యు ఆర్ యం కాలనీలో పోలీస్ డ్రైవ్







- ఆరిలోవ సిఐ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కార్డినెన్ సెర్చ్
- ఏడు ద్విచక్ర వాహనాలను ఆరిలోవ పోలీస్ స్టేషన్ కు తరలించిన సిబ్బంది

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 12:** ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో 13వ వార్డ్ శ్రీకాంత్ నగర్ సమీపంలో ఉన్న జేఎన్ఎన్యుఆర్ఎం గృహ సముదాయాలలో కార్డినెన్ సెర్చ్ ఆపరేషన్ సి ఐ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.శనివారం తెల్లవారు ఐదు గంటల నుండి జరిగిన ఈ ఆపరేషన్ లో ఎస్సై వై కృష్ణ శంకర్రావు ఏఎస్ఐ శ్రీనివాసరావు.హెడ్ కానిస్టేబుల్,ముగ్గురు మహిళా కానిస్టేబుల్ తో పోలీసులు బృందాలుగా ఏర్పడి బృహత్ సముదాయాలలో ఉన్న ద్విచక్ర వాహనాలను పరిశీలించారు.ఎటువంటి పత్రాలు లేని ఏడు ద్విచక్ర వాహనాలను గుర్తించి స్టేషన్కు తరలించారు. వాహనదారులను ఉద్దేశించి సిఐ మల్లేశ్వరరావు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా పత్రాలు లైసెన్సు కలిగి ఉండాలని ముఖ్యంగా ప్రతి వాహనదారుడు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేసుకోవాలని, వాహనము నడిపేటప్పుడు ఎటువంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, అతివేగంగా వాహనం నడుపుట మంచిది కాదని పలు సూచనలు ఇచ్చారు. స్థానిక నాయకులు కెల్లా సత్యనారాయణ, పిల్లి వీర్రాజు, కేబుల్ వాసు,స్థానిక శాంతి భద్రతల సమస్యలను సీఐకు వివరించారు.సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని సి ఐ తెలిపారు.

# సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నికల్ విద్యార్థుల భవిష్యత్తు పురుగు పట్టిందా



చింతపల్లి సర్పంచ్ పుష్పలత ఆవేదన.

**చింతపల్లి పెన్ పవర్ జూలై 12 :-**
చింతపల్లి సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్య కలలకు పురుగు పట్టిందని చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత ఆవేదన వ్యక్తం చేశారు. 2011లో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో చింతపల్లి ప్రాంతీయ పరిశోధన కేంద్రంలో ప్రారంభమైన సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల అనేక మందినిరుపేదవిద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచిందని ఆమె గుర్తు చేశారు. కడప, తిరుపతి, ఖమ్మం వంటి దూర ప్రాంతాల నుంచి ఎందరో పేద విద్యార్థులు ఈ పాలిటెక్నికల్ కళాశాలలో చేరి విద్యను అభ్యసించి ఉన్నత ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా స్థిరపడ్డారని ఆమె తెలిపారు. ఇలాంటి కళాశాలలు పేదలకు ఉన్నత విద్యకు తావు, ఉపాధి అవకాశాలకు మార్గం అన్నారు. కుటుంబంలో ఇద్దరు పిల్లలు ఉన్నప్పుడు ఒకరిని అయినా ఉన్నత విద్యకు పంపే అవకాశం ఇలాంటి పాలిటెక్నికల్ కళాశాలల వల్లే ఫలితం లభిస్తుందని, ఇది పేదలకు ఆశాజ్యోతి అని ఆమె వివరించారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాలను రద్దు చేయడం బాధాకరమని, ఇది గిరిజనులు మరియు పేద విద్యార్థుల భవిష్యత్తుపై గండిపెట్టడమేనని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్రాంతపు నిరుపేద విద్యార్థులు ఇక ఎక్కడ చదువుకుంటారు ఆర్థికంగా ఎలా నిలదొక్కుకుంటారు. అని ఆమె కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉన్న విద్యాలయాలను మరింత అభివృద్ధి చేయకుండా రద్దు చేయడం విద్యార్థులకు శాపంగా మిగిలిపోతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను యధాతథంగా కొనసాగించి 2025%-%26విద్యాసంవత్సరానికిప్రవేశాలుకల్పించాల్సిందిగా ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కండి.

**- సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ.**
**-మండల కార్యదర్శిగా నాలుగవసారి ఎన్నికైన పేట్ల పోతురాజు.**

**చింతపల్లి పెన్ పవర్ జూలై 12:-** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలని సిపిఐ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ దిశ నిర్దేశం చేశారు. ఆ పార్టీ 23వ మండల మహాసభ స్థానిక గిరిజన ఉద్యోగ భవన్ లో ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ ల ఆధ్వర్యంలో 17 మందితో మండల సమితిని ఏర్పాటు చేశారు. వీరిలో పేట్ల పోతురాజు ను నాలుగోసారి మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతోపాటు సహాయ కార్యదర్శులుగా పోత్తూరు చిన్నారావు, ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు లు, మిగిలినవారు సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముందుగా మండల కార్యదర్శిగా నాలుగవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన పేట్ల పోతురాజును వారి కార్యవర్గాన్ని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన్య ప్రాంతంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. మన్య ప్రాంతంలో సిపిఐ పార్టీకి నేటికీ ఆదరణ తగ్గలేదన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ప్రతిక్షణం సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. పార్టీ ఉద్యమాల వలననే ఈ ప్రాంతంలో చాలామందికి భూమిని కల్పించడంతోపాటు గ్రామాల ఏర్పాటుకు సిపిఐ పార్టీ కృషి చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు, పోత్తూరు చిన్నారావు, షేక్ రెహ్మాన్ (బుజ్జి) గంజారి రమణ, గెమ్మెల కుజ్జన్న, బాలన్న, సేందేరి రాంబాబు, గొల్లోరి కామేశ్వరరావు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు




# ఆదివాసీ జాతీయ స్థాయి సమావేశానికి హాజరౌతున్నాం:ఆదివాసీపార్టీ



**గూడెం కొత్త వీధి పెన్ పవర్, జూలై 12**:రాజస్థాన్ రాష్ట్రంలోని డుంగర్ పూర్ వేదికగా జరుగుతున్న జాతీయ స్థాయి ఆదివాసీ సమావేశానికి హాజరౌతున్నామని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయస్థాయిలో ఆదివాసి జాతిని ఏకం చేయాలని జరుగుతున్న సమావేశానికి హజరైయ్యేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఆదివాసీ ప్రతినిధులుగా హజరౌతున్నామని,ఆదివాసీ ప్రజాసంఘాలు,ఉద్యోగ సంఘాలు,ఆదివాసీ రాజకీయ పార్టీల నాయకులతో జరిగే ఈ సమావేశం గతంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్, చత్తీష్ ఘర్ రాష్ట్రంలోని రాయిపూర్ లో జరిగాయని,జులై 13,14,15వ తారీఖులలో రాజస్థాన్ రాష్ట్రంలోని డుంగర్ పూర్ వేదికగా జరుగుతున్నా ఈ జాతీయ స్థాయి సమావేశానికి ఏలూరు జిల్లా భారత్ ఆదివాసీపార్టీ జిల్లా అధ్యక్షుడు తెల్లం రవి ప్రసాద్,రాష్ట్ర కార్యదర్శి సరియం కన్నపరాజు,రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు పాల్గొంటున్నామని ఆ ప్రకటనలో తెలిపారు.భవిష్యత్తులో వివిధ రాష్ట్రాల్లో జరుపుతారని,ఆంధ్ర ప్రదేశ్ లో త్వరలోనే జరపాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు.

# హుకుంపేట సంతలో కనువిందు చేసిన పెద్ద పనసకాయలు.



**హుకుంపేట పెన్ పవర్ జూలై 12** హుకుంపేట మండలంలో శనివారం సంత కావడంతో రైతులు పండించిన పంటను తెచ్చి అమ్ముకుంటారు ఈ క్రమంలో ఓ రైతు తన పొలంలో పడిన పెద్ద పెద్ద పనసకాయలను దాదాపు 4:30 అడుగులు పొడవాటి పనస పళ్ళు ను సంతకు తీసుకొని రాగా. ఆ పళ్ళు వ్యాపారులను చూపరులను అబ్బురుపరిచాయి సాధారణ పరిమాణ కంటే పెద్దదిగా ఉండడంతో మైదాన ప్రాంత వ్యాపారులు ఆ పనస పళ్ళను కొనేందుకు ఆసక్తి చూపించారు. దీంతో మంచి రేటు పలకడంతో రైతులు. ఇటు మంచి సైజు ఉన్న పళ్ళు దొరకడంతో వ్యాపారులు ఆనందపడ్డారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో ఆంధ్ర రాష్ట్రానికి 5 అవార్డులు





- విశాఖ నగరానికి జాతీయస్థాయి ప్రత్యేక కేటగిరిలో మినిస్టీరియ అవార్డు
- కాపులుప్పాడ లో బయోమైనింగ్ సక్రమంగా నిర్వహించాలి.
- ఆ ప్రాంతాన్ని పచ్చదనంతో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం.
- స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తున్న విశాఖ నగర ప్రజల భాగస్వామ్యంతోనే జీవీఎంసీకి ఈ ప్రత్యేక అవార్డు .
- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్.

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 12. :** విశాఖ నగరంలో గల కాపుల ఉప్పాడ డంపింగ్ యార్డ్ నందు బయో మైనింగ్ నిర్వహణ కార్యక్ర మాలు సక్రమంగా జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొ ల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వహించా ల్సిందేనని, ఘన వ్యర్థ పదార్థాలు నిలువచేసే బయో మైనింగ్ చేసిన ప్రదేశంలో పచ్చదనాన్ని పెంపొందించి పర్యాటక ప్రాంతంగా కాపుల ఉ ప్పాడ డంపింగ్ యార్డ్ ను అభివృద్ధి చేస్తామని స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టా భిరామ్ పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీ ఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జిందాల్ వేస్టు టు ఎనర్జీ ప్లాంట్, జిగ్మా సంస్థ ప్రతినిధులతో కలసి కాపుల ఉప్పాడ డంపింగ్ యార్డులో బయో మైనింగ్ జరుగుచున్న ప్రదేశాన్ని పర్యటించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ కాపులు ఉప్పాడ డంపింగ్ యార్డులో వ్యర్థ పదార్థాలు నిలువచేసే బయో మైనింగ్ చేయు ప్రదేశాన్ని కలియతిరిగి అక్కడ ఉన్న ల్యాబ్ లో జరుగుతున్న బయో మైనింగ్ ప్రక్రియను పరిశీలించారు. జులై 11వ తేదీకి 5 ఎకరాలలో 2.01 లక్షల మెట్రిక్ టన్ను లు లెగసి వేస్ట్ ను బయో మైనింగ్ చేయాలని స్వచ్ఛంద్ర కార్పొరేషన్ నిర్ణయించగా ఇప్పటికి జరిగిన 1.63 లక్షల మెట్రిక్ టన్నులు బయో మైనింగ్ ప్రక్రియ ఆలస్యంపై ఆరా తీస్తూ త్వరి తగతిన సక్రమంగా బయోమైనింగ్ ప్రక్రియ జరపాలని జిగ్మా సంస్థ నిర్వాహకులకు చైర్మన్ ఆదేశించారు. బయో మైనింగ్ ప్రక్రియ పూర్తయి న ప్రాంతంలో పచ్చదనాన్ని పెంపొందించి ఒక నందనవనంగా పర్యాటక ప్రాంతంగా కాపులు ప్పాడ డంపింగ్ యార్డ్ ను తీర్చిదిద్దడం జరుగుతుందని , ఏ రోజు ఉత్పత్తి అయ్యే చెత్తను ఆ రోజే ప్రాసెస్ అయ్యే విధానాన్ని తీసుకొస్తామని,డంప్ యార్డ్ ఫ్రీ రాష్ట్రంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే రాష్ట్ర ముఖ్య మంత్రి లక్ష్యమని చైర్మన్ తెలిపారు. ఆ దిశగా బయోమైనింగ్, విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల పని నాణ్యతలో సూక్ష్మ పరిశీలన ఆన్లైన్ ద్వారా జరుపుతున్నామన్నారు. త్వరలోనే డ్రోన్ల ద్వారా సర్వే కూడా చేపట్టి ఈ ప్లాంట్లను మరింత అభివృద్ధి దిశగా చర్యలు చేపడతామన్నారు. భయమైనింగ్ ఈ ప్రాంతంలో పచ్చదనాన్ని పెంపొందించడంలో జీవీఎంసీ కమిషనర్ సృజనాత్మకతతో ప్రత్యేకంగా పైలెట్ ప్రాజెక్టును నిర్వహిస్తారని అన్నారు. అనంతరం జిందాల్ ప్లాంట్ నిర్వాహకులతో మాట్లాడుతూ 15 మెగా వాట్ ల నుండి 20 మెగావాట్ల వరకు విద్యుత్తు తయారీకి కెపాసిటీని కూడా పెంచాలని వారికి ఆదేశించారు . విశాఖ నగరంలో రోజు వస్తున్న 1200 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి నుండి విద్యుత్ తయారీ అద్భుతంగా జరుగుతుందని ఆయన తెలిపారు. నగరంలో కాలుష్య నియం త్రణకు, గాలిలో నాణ్యతను పెంపొందించేం దుకు చెత్త తరలింపు ప్రక్రియకు సంబంధించి చెత్త తరలింపుకు ప్రత్యేకంగా 95 విద్యుత్ వాహనాలను అందిస్తామని, మొబైల్ ట్రాన్స్ఫర్ స్టేషన్ అభివృద్ధి దిశగా అవసరమగు కంపాక్టర్ లను కూడా జీవీఎంసీకి అందిస్తామన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో ఆంధ్ర రాష్ట్రానికి 5 అవార్డులు: విశాఖపట్నం జీవీఎంసీ కి స్పెషల్ కేటగిరి మినిస్ట్రీయల్ అవార్డు ,రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ రాష్ట్రస్థాయి మినిస్ట్రి యల్ అవార్డు, విజయవాడ, గుంటూరు, తిరుపతి లకు సూపర్ స్వచ్ఛ లీగ్ అవార్డులు

స్వచ్ఛభారత్ ధ్యేయంగా స్వచ్ఛ ఆంధ్ర ఉద్య మం చేపట్టి , ప్రతి నెల 3 వ శనివారం స్వర్ణాం ధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమాలు రాష్ట్రమంతట నిర్వహిస్తూ భారత ప్రధాని ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ అభియాన్ కు ఒక బ్రాండ్ అంబాసిడర్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నిలిచి ఆంధ్ర రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర దిశగా అభివృద్ధి పరుస్తున్నారని, దాని ఫలితంగా స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో ఆంధ్ర రాష్ట్రానికి జాతీయస్థాయిలో 5 అవార్డులు దక్కడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణం అని చైర్మన్ అన్నారు. సుందరీకరణకు ఆదర్శనగ రంగా నిత్యం పరిశుభ్రతతో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్న విశాఖ నగరానికి స్వచ్ఛ సర్వేక్షన్ 2024 జాతీయ స్థాయిలో ప్రత్యేక కేటగిరిలో మినిస్టీరియల్ అవార్డు దక్కడం అభినందనీయమని, అన్ని నగరాలకు స్ఫూర్తిదాయకమని, అను నిత్యం స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తున్న విశాఖ నగర ప్రజల భాగస్వామ్యంతోనే జీవీఎంసీకి స్వచ్ఛ సర్వేక్షన్ 2024 కు సంబంధించి ప్రత్యేక కేటగిరీలో జాతీయస్థాయి మినిస్టీరియల్ అవార్డు లభించిందని, విశాఖ నగర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తూ, జీవీఎంసీ కమిషనర్ కు, యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలను ఈ సందర్భంగా చైర్మన్ తెలియజేశారు. రాష్ట్రస్థాయి కేటగిరీలో మినిస్ట్రీయల్ అవార్డు రాజమండ్రి కి దక్కినందుకుగాను అప్పటి రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అయిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గకు అభినందనలు తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2025లో జాతీయస్థాయిలో విశాఖ నగరం ప్రథమ స్థానమే లక్ష్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ కు చైర్మన్ సూచించారు.

అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖ నగరానికి జాతీయస్థాయి ప్రత్యేక కేటగిరిలో మినిస్టీరియ అవార్డు, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ కు రాష్ట్రస్థాయి లో మినిస్టీరియల్ అవార్డులు రావడం ఆనందదాయకంగా ఉందని, విశాఖ నగరానికి ప్రథమ స్థానం సాధించడమే లక్ష్యంగా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తామని కమిషనర్ అన్నారు. విశాఖ నగరానికి జాతీయస్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణకు సంబంధించి ప్రత్యేక కేటగిరీలో మినిస్టీరియల్ అవార్డు లభించడం ఆనందదాయకమని, ఈ పురస్కారానికి సహకరించిన విశాఖ నగర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలను కమిషనర్ తెలిపారు. కాపులుప్పాడ డంపింగ్ యార్డులో 3 ఫేజెస్ పూర్తి చేసుకోగా 4 వ ఫేస్ లో బయోమైనింగ్ జరిపిన ప్రాంతంలో కూడా పచ్చదనాన్ని పెంపొందించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ఒక పైలెట్ ప్రాజెక్టును రూపొందిస్తామన్నారు. ఇప్పటికే 80 నుండి 90% వరకు నిత్యం ఇంటింటి నుండి వ్యర్థ సేకరణ జరుపుతున్నామని ,ఇది శత శాతం జరిపేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. కాపులప్పాడ డంపింగ్ యార్డ్ లో గల బయో మైనింగ్ జిందాల్ పవర్ ప్లాంట్ ల ప్రక్రియలను పనితీరును తరచుగా పరిశీలిస్తూ అభివృద్ధి పరంగా చర్యలు చేపట్టాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ గారు సూచించారని, ఆ మేరకు విశాఖ నగరాన్ని నిత్య పరిశుభ్రతతో సుందరంగా తీర్చిదిద్దుతామని కమిషనర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి ,పర్యవేక్షక ఇంజనీర్ గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ రత్నాకర్ రెడ్డి, సహాయక వైద్యాధికారి డాక్టర్ ఎన్ కిషోర్,జిగ్మా సంస్థ, జిందాల్ సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలు స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా కృషి







## సూపర్ సిక్స్ హామీలు అమలుచేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం కె.కె రాజు

**విశాఖ ఉత్తరం,పెన్ పవర్, జులై 12** :విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 'బాబు ష్యూరి టీ - మోసం గ్యారెంటీ' అనే కార్యక్రమం ప్రారంభో త్సవం అక్కయ్యపాలెం,షాదిఖాన కల్యాణ మండపంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ.బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ' కార్యక్రమం ద్వారా చంద్రబా బు నాయుడు పాలనలో చోటుచేసుకుంటున్న అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు త్వరలో ప్రతి వార్డులో "బాబు ష్యూరిటీ %-% మోసం గ్యారంటీ" కార్యక్ర మాన్ని నిర్వహిస్తూ చంద్రబాబు పాలనలో జరిగిన మోసాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. 2014లో రాష్ట్ర విభజన సమయంలో జరిగిన ఎన్నికల్లో పరిపాలనలో అనుభవం ఉందని చంద్రబాబు నాయుడుకి ప్రజలు అవ కాశం కల్పిస్తే ప్రజలను మోసం చేసి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరించి పరిపాలించడంలో విఫలం చెందితే నాడు ప్రతిపక్ష నేతగా వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం ప్రభుత్వంను ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయమని అనేక పోరాటాలు చేసిన నాటి ప్రభుత్వం స్పందిం చకపోవడంతో ప్రజలకు ధైర్యాన్ని నింపాలని వారికి భరోసాగా ఉండాలని రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 3648 కిలో మీటర్ల సుదీర్ఘ పాద యాత్ర చేసి పాదయాత్రలో ప్రజలు దగ్గర నుండి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని అధ్యా యనం చేసి ఆసమస్యలను పరిష్కారించడానికి ఎలాంటి పదకాలు తీసుకువస్తే రాష్ట్రంలో పేద రికం నిర్మూలించగలుగుతాము అని నవర త్నాలు పథకాలు రూపొందించారని..అధికారం చేపట్టిన తరువాత ఇచ్చిన మాటమీద నిలబడి చెప్పినదానికంటే మిన్నగా చెప్పిన సమయం కన్నా ముందుగా ప్రతి సంక్షేమ పథకం కూడా అమలు చేసారని అన్నారు.గత ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన,బిజెపి, పార్టీలు ఒక కూటమిగా ఏర్పడి సూపర్ సిక్స్ పేరుతో అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలందరినీ నమ్మించి,మోసగించి, అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా చంద్రబాబు నాయుడు ఏకపక్ష నిర్ణయాలతో రాష్ట్రానికి కష్టాలను తెచ్చే విధంగా ప్రతి అంశంలో వివక్ష చూపిస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రశ్నించే ప్రతి గొంతుకును నొక్కే ప్రయత్నం చేస్తూ తప్పుడు కేసులతో అరాచకాలతో ఈరోజు రాష్ట్రంలో శాంతిభద్రతలకు వికటం కలిగిస్తూ ఈ రాష్ట్రాన్ని పరిపాలించడంలో కూటమి ప్రభుత్వం నూటికి నూరు శాతం విఫలం చెందిందని మండిపడ్డారు. 2019 నుండి 2024 వరకు జగన్మోహన్ రెడ్డి గారు సారథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆదర్శంగా నిలిస్తే.. చంద్రబాబు నాయుడు ఇప్పటికీ కూడా కళ్ళబొల్లు కబుర్లు చెబుతూ పరిపాలన చేయడం లో విఫలం చెంది నిస్సిగ్గుగా సూపర్ సిక్స్ హామీలన్నీ కూడా అమలు అయిపో యాయని వారికున్న ప్రచార మాధ్యమాలు ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కదిరి బాబురావు మాట్లాడుతూ చంద్ర బాబు మోసగాడు అని ఇప్పుడు మన కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు ఆయన గురించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 20 సంవత్సరాలు అందరికి తెలుసు ఎప్పుడైతే ఎన్.టి.రామారావు గారికి వెన్ను పోటు పొడిచి అధికారం లోకి వచ్చాడో అప్పుడు నుంచి కూడా ఆయన మాటకు షూరిటీ లేదు గ్యారెంటీ లేదు ఎందుకంటే నేను తెలుగుదేశం పార్టీ లో ఉన్నప్పుడు నాకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తాను అని చివరి వరకు ఇవ్వకుండా చివరలో వేరే నియోజకవర్గం లోకి వెళ్ళమని అనేక రకములుగా నన్ను మోసం చేసి అనేక రకములుగా ఇబ్బంది పెట్టేవాడు ఇంకా అక్కడ ఉండ లేక జగన్ తో మాటలాడి వైసీపీ లోకి రావడం జరిగింది. ఆంధ్ర రాష్ట్రం బాగుపడాలంటే మరలా జగన్ సీఎం ఆవవ లిసిన అవసరం ఎంతయున ఉంది కాబట్టి వైసీపీ సైన్యం అంత కలిసి కట్టుగా పని చేయాలని అన్నారు అదే విధముగా కె. కె.రాజు బాగా కష్టపడే నాయకుడు దురదృష్టం కొద్దీ ఆయన రెండుసార్లు ఓటమి చెందారు ఆయన సరే వెనకంజ వేయకుండా పార్టీ కోసం నిరం తరం కష్టపడుతున్నాడు ఇలాంటి వ్యక్తి నీ మనం ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని దీని కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజ య కుమార్,రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నా థం,మాజీ వుడా చైర్మన్ రవిరాజు ,డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంక రరావు,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి,వావిలపల్లి ప్రసాద్,రెయ్యి వెంకటరమణ,బర్కత్ అలీ,కె.వి.యన్ శశికళ, సేనాపతి అప్పారావు,పేడాడ రమణికుమారి, బొగ్గు శ్రీను,మాజీ కార్పొరేటర్లు జి.వి రమణి, పామోటి బాబ్జి,దల్లి రామకృష్ణ రెడ్డి,వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి,పైడి రమణ,పీలా వెంకటలక్ష్మీ,నీలి రవి,బలిరెడ్డి గోవింద్, సుకుమార్,ఐ.రవి కుమార్,బల్లా శ్రీనివాస్,గుడ్ల అశోక్ కుమార్ రెడ్డి,బొడ్డేటి కిరణ్,బీశెట్టి ప్రసాద్,వేణు,విశాఖ ఉత్తర నియోజకవర్గ రాష్ట్ర,జిల్లా నాయకులు,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు,సీనియర్ నాయకులు, మాజీ డైరెక్టర్లు,నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు%ు% సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్న సమారాధన






**గాజువాక: పెన్ పవర్, జూలై 12:**జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీలో గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ప్రతి వారం నిర్వహించే అన్న ప్రసాదం వితరణ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిత్తన అప్పల రెడ్డి లక్ష్మీ దంపతుల మనవడు గణేష్ కుమార్ వందన ప్రియ కుమారుడు పౌరస్ కిషన్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ నిర్వహించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర గాజువాక నియోజకవర్గంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయం ఇది ఒక్కటే స్వామివారిని ఏడు వారాలు దీక్షపుని స్వామి వారిని నిష్టగా పూజలు చేసే దీక్ష విరమించుకొని మనసులో కోరికలు ఏమైతే ఉన్నవా స్వామి వారికి చెప్పుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం 8 గంటల నుండి శ్రావణి నక్షత్రం స్వామివారి పుట్టినరోజు సందర్భంగా మహాభిషేకం పూజా కార్యక్రమంలో పాల్గొనే భక్తులు స్వామి వారికి అభిషేకంలో పండ్లు, అల్లరసాలు చక్కెర, పాలు మొదలగు అభిషేకముకు అవసరమైన పదార్థం ఏదైనా స్వామివారికి సమర్పించుకోవచ్చు అని ఆలయ నిర్వహకులు తెలియజేశారు. పెదగంట్యాడ ప్రాంతానికి పైడిమాంబ కోలాటం టీం వారు కోలాటం నిర్వహించారు. చెందినఈ కార్యక్రమంలో పాంద్రంగి జయరాజ్, పిట్ట ప్రకాశ్ రెడ్డి,గొరుసు రామలక్ష్మి, తిప్పల స్వాతి,చిన్నమ్మలు, చిట్టమ్మ, బొబ్బిలి స్వాతి, ఎస్ ప్రభావతి, హిమజ, పద్మ, శరగడం సావిత్రమ్మ, రమ, పండురి సత్యవతి, ఉషారాణి, కాంతమ్మ, కే భవాని, జి కుమారి, లీల, రూప దేవి, కే భవాని , గవరలక్ష్మి మరియు ఆలయ సేవకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బలపం పంచాయితీలో ఉపాధ్యాయులు లేని పాఠశాల

పశువులు కాపు వెళుతున్న విద్యార్థులు.



**చింతపల్లిపెన్ పవర్ జూలై 12** :-చింతపల్లి మండలంలోని బలపం పంచాయతీ పరిధిలో ఉన్న దిగజనాభ పాఠశాల ఉపాధ్యాయులు నియమించకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ఎక్కడి దాకా అని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఈ పాఠశాలకు ఇప్పటివరకు పాఠశాల తలుపులు మూతపడినట్లే పరిస్థితి ఉంది. దాంతో చదువుకోవాల్సిన చిన్నారులు పుస్తకాలు పట్టుకోకుండానే వ్యవసాయ పంట పొలాల్లోకి పరుగులు పెడుతున్నారు. కొందరు గిత్తెలకు తోడు వ్యవసాయ పనుల్లో తల్లిదండ్రులకు తోడ్పడుతుండగా, మరికొందరు ఆవులను మేతకు అడవులకి తోలుకెళ్తున్నారు. ఉపాధ్యాయుల కొరత సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు గ్రామస్తులు తాము తీసిన ఫోటోలు, సమాచారం వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేస్తున్నారు. దిగజనాభ గ్రామస్తులు వెంటనే సమస్యనుపరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. అల్లూరి జిల్లా కలెక్టర్ సహా పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు స్పందించి తగిన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థుల భవిష్యత్తుకు గారంటీ ఇవ్వాలని కోరుతున్నారు.

# ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని,అభివృద్ధిని

- కోతలు లేని సంక్షేమాన్ని అందిస్తున్న కూటమి ప్రభుత్వం భీమిలి ఎమ్మెల్యే గంటా





**భిమిలి పెన్ పవర్, జులై 12.** :ఎలాంటి కోతలు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు అందుకుంటోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం సాగర్ నగర్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని.. చేపట్టిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో రూ. 2 వేల పెన్షన్ రూ. 3 వేలు చేస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి, ఏడాదికి రూ.250 చొప్పున అయిదేళ్ల తీసుకున్నారని విమర్శించారు. అలాగే ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి రూ. 15 వేల వంతున ఇస్తామని చెప్పి.. అధికారంలోకి వచ్చాక ఒక బిడ్డకే అమ్మఒడి ఇస్తామని ప్లేట్ తిప్పేశారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం కూటమి అధికారంలోకి రాగానే రూ. 3 వేల పెన్షన్ ఒక్కసారిగా రూ. 4 వేలకు పెంచిందన్నారు. అలాగే ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో 42 లక్షల మందికి అమ్మఒడి ఇవ్వగా.. కూటమి ప్రభుత్వంలో 67 లక్షల మందికి తల్లికి వందనం ఇచ్చామని వివరించారు. అనంతరం షిర్డీ సాయి సాగరేశ్వర స్వామి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్పీలకు గంటా ట్యాబ్ లు అందజేశారు. కార్యక్రమంలో జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, కార్పొరేటర్లు పి.వి.న రసింహం, లొడగల అప్పారావు, కూటమి నాయకులు పిల్లా వెంకట్రావు, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.క్రెడాయ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్,అంతకుముందు ఎండాడ ఎం.కె.1 లో భవన నిర్మాణ కార్మికులకు క్రెడాయ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ను గంటా ప్రారంభించి మందులు పంపిణీ చేశారు. పలువురు క్రెడాయ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాల గురించి ప్రతి ఇంటికి వివరిస్తూ పర్యటన

- ప్రజలు వారి చెప్పిన సమస్యలు నివృత్తి
- ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజకవర్గం శాసనస భ్యులు పి జి వి ఆర్ నాయుడు గణబాబు





**ములగాడ, పెన్ పవర్, జూలై 12** :ముఖ్యమంత్రివనారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భగంగా 58వ వార్డు శ్రీహరిపురం పాత రామాలయం వద్ద నుండి గుల్లలపాలెం వరకు వార్డు అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు మరియు మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ పోతాబత్తు ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారుకార్య క్రమానికి ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పి జి వి ఆర్ నాయుడు గణబా బు మరియు పశ్చిమ నియోజకవర్గం పరిశీలిక లు రంగనాయకులు ముఖ్యఅతిథిలుగా పాల్గొ ని మాట్లాడారు, జగన్ పాలనలో గాడితప్పిన అభివృద్ధి, సంక్షేమాన్ని కేవలం ఏడాది పాలనలోనే ప్రగతి పథంలో నడిపించామని, ఎన్నడు లేని విధంగా రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చాయని అచ్చం నాయుడు లోవలో టిడ్కో ఇల్లు లు పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు ఇవ్వడం జరుగుతుందని ఇప్పటికే 33 కెవి సబ్ స్టేషన్ కూడా ప్రారంభించామని తెలిపారు .అలాగే తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద తల్లులు ఖాతాలో జమ చేసిన ఏకైక ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం అని నన్ను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు సేవ చేయడమే నా సంకల్పం అని తెలిపారు అనంతరం నియోజ కవర్గం శాసన సభ్యులు గణబాబు శ్రీహరిపురం మీదుగా కుంచమ్మ కాలనీ గుల్లలపాలెం మీదు గా ఇంటింటికి తిరిగి గడిచిన గత సంవత్సరంలో చేసిన అభివృద్ధి మరియు అందించిన సంక్షేమ ఫలాల గురించి ప్రతి ఇంటికి వివరిస్తూ పర్యటన లో ప్రజలు వారి చెప్పిన సమస్యలు నివృత్తి చేశారు అదేవిదంగా తల్లికి వందనం, పెన్షన్ లబ్ధిదారులు గణబాబు గారికి కృత్షతలు తెలియజేసారు.

ఈ యొక్క కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ శిరం ఉమా మహేశ్వరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొప్పు ల వెలమ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరే షన్ డైరెక్టర్ సిహెచ్ రామ్మోహన్ నాయుడు యూనిట్ ఇంచార్జ లు బూత్ ఇంచార్జ్ లు, వార్డు నాయకలు క్లిష్టర్ ఇంచెర్జెస్, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# కారంచేడు దళిత అమరవీరుల 40వ వర్ధంతి సభ



- మనువాద కార్పొరేట్ ఫాసిజానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు చేయాలి.
- కారంచేడు ఉద్యమ సామాజిక కార్యకర్త భగత్ సింగ్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జులై 12** :మనువాద కార్పొరేట్ పాసిజానికి వ్యతిరేకంగా ప్రజా దళిత పౌర సంఘాలు సమరశీల పోరాటా లు చేయాలని కారంచేడు ఉద్యమ సామాజిక కార్యకర్త భగత్ సింగ్ పిలుపునిచ్చారు. కారంచే డు దళిత అమరవీరుల 40వ వర్ధంతి సభ సిపిఐ (యం.యల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యం లో శనివారం ఉదయం పౌర గ్రంథాలయంలో జరిగింది. సభలో ఆయన ప్రసంగిస్తూ కారం చేడులో 1985 జూలై 17న దళితుల నెత్తురు ఏరులై పారిందని ఒక పథకం ప్రకారం చుట్టు పక్కల గ్రామాల కమ్మ భూస్వామ్య వర్గం అధికా రమదంతో జరిపిన దాడిలో 5గురు దళితులు అసువులు బాశారని తెలిపారు. కత్తులు బరిసె లు, గొడ్డలు, ఈటెలు, దుడ్డు కర్రలతో జులై 17న.ఉదయాన్నే మాదిగ పల్లెను చుట్టుముట్టి ఊరిపై అన్ని వైపుల నుండి వందలాది మంది ట్రాక్టర్లు, బైకులతో సమీకరించబడి భయానక దాడి చేశారని వివరించారు. తిరగబడే, తప్పిం చుకునే అవకాశం లేకుండా తమను ప్రశ్నిస్తున్న దళితవాడపై కక్షగట్టి మూకుమ్మడి హత్యా కాండ, అత్యాచారాల పరంపరకు ఆ అగ్రకుల ఉన్మాదులు పూనుకున్నారని చెప్పారు. మరె వ్వరూ తిరిగి తమ వైపు తలెత్తకూడదనే లక్ష్యం తో కుట్రపూరితంగా, ఉద్దేశ్యపూర్వకంగా హత్య లు చేయడంతో పాటు ఇళ్ళను, సామాన్లను ధ్వంసం చేశారని తెలిపారు. ఈ క్రూరమైన దాడిలో దుడ్డు రమేష్, తేళ్ల మోషే, తేళ్ల ముత్తయ్య, తేళ్ల యెహోషువ, దుడ్డు వందనం, దుడ్డు అబ్రహం చంపబడ్డారని దాదాపు 100 మందిని వెంటపడి వేటాడి తీవ్రంగా గాయపరిచి మహిళలపై అత్యాచారాలు చేశారని నాటి సంగతులను గుర్తు చేశారు. ఘటనకు ప్రధాన సాక్షిగా ఉన్న దుడ్డు వందనం తల్లి ఆలీసమ్మను 6వ వ్యక్తిని సాక్ష్యాలను లేకుండా చేయడానికి నిద్రిస్తుండగానే ఇంట్లోనే ఆమెను హత్య చేశార ని వివరించారు. ఈ హత్యాకాండకు సూత్రధారి దగ్గుబాటి చెంచురామయ్య వియ్యంకుడు కూ డా అయిన అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామా రావును, బాధితుల పరామర్శకు, పరిహారాల చెల్లింపుకు కూడా ఆ నాడు దళితులు అడుగు పెట్టనీయలేదన్నారు. ఆ నాటి ఉద్యమానికి దళిత సంఘాలు, అంబేద్కర్ సంఘాలు, విప్లవ పార్టీలు, విప్లవ సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు బాధిత దళితులకు అండగా నిలిచాయని తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు వై కొండయ్య మాట్లాడుతూ కార్పొ రేట్ శక్తులు తమ ఏజెండాను శక్తివంతంగా అమలు చేయాలంటే, ప్రజల మధ్య విద్వేషాల ను సృష్టించే, వారిని విభజించే, ప్రజా పోరాటా లను దెబ్బతీయ గలిగే శక్తులను అన్వేషించా యని తెలిపారు. అందుకే కార్పొరేట్ శక్తులు మన్మోహన్ సింగ్ ని, కాంగ్రెస్ ని ఒకవైపున ప్రక్కన పెట్టి, మరోవైపున కాంగ్రెస్ పరిపాలనా కాలంలో దేశంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని తన మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేశాయన్నారు. ఆర్ఎస్ఎస్ బిజెపిలను, గుజరాత్ అభివృద్ధి నమూనాను, అప్పటికే నేరగాళ్లుగా పేరు పడ్డ నరేంద్ర మోడీ అమిత్ షాలను, ప్రత్యామ్నాయమైన తమ వారిగా ప్రకటించాయని తెలిపారు. వారి మద్దతుతో దళిత బహుజన శక్తులకు సంబంధించిన హక్కులను నీరు గార్చే కుట్రలకు పూనుకున్నారని, వీటికి వ్యతిరేకంగా ఉద్య మించాలని పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే ట్రస్ట్ చైర్ పర్సన్ గూడూరు సీతామహాల క్ష్మి మాట్లాడుతూ చాతుర్వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థలకు వ్యతిరేకంగా చరిత్రలో బుద్ధుడు, చార్వాకులు, జైన్లు, ఆధునికంలో మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే, ఫాతిమా, సంత్ రవిదాస్, అయ్యంకాళీ, అయోతీ దాస్, కుసుమ ధర్మన్న, పెరియారు, సాహు మహారా జ్, అంబేద్కర్ లాంటి మహనీయులు త్యాగ పూరిత పోరాటాలు నిర్వహించారని తెలిపారు. అంబేద్కర్ భారత రాజ్యాంగ రచన ద్వారా బడుగు బలహీన వర్గాలకు అనేక హక్కులు కల్పించారన్నారు. కానీ ఈ 75 ఏళ్ల కాలంలో పాలకవర్గాలు వాటిని అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యూ డెమోక్రసీ కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక దాడులు ఇటీవల కాలంలో దళితులపై పెరిగాయని తెలిపారు. భూస్వామ్య పెత్తందారి శక్తులు కార్పొరేట్ శక్తులు ఏకమై సాగిస్తున్న ఈ దాడులను ప్రతిఘటించడానికి కారంచేడు, చుండూరు తదితర సామాజిక న్యాయ పోరాటాల నుండి ప్రతిఘటన చైతన్యాన్ని స్ఫూర్తిగా స్వీకరించి ముందుకు సాగాలని కోరారు. న్యూ డెమోక్రసీ ఏరియా కమిటీ నాయకులు కె. నిర్మల అధ్యక్షత జరిగిన సభలో కె చిన్నారావు (భీం సేన వార్ అధ్యక్షులు), ఎం లక్ష్మి( పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు), ఎస్ వి రమణ (దళిత విముక్తి కన్వీనర్),జీడి సారయ్య (భారత నాస్తిక సమాజం), దేవా (ప్రజాపోరు) ప్రసంగించగా అధిక సంఖ్యలో సంఘాల నేతలు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు. అరుణోదయ కళాకారులు కారంచేడు అమరుల గురించి పాడిన పాటలు, దళిత చైతన్య పాటలు సభికులను ఉత్తేజపరిచాయి.

# విద్యతో పాటు ఆరోగ్యం పైనా దృష్టి






**గాజువాక: పెన్ పవర్, జూలై 12:** విశిష్టమైన విద్యా ప్రమాణాలతో ముందుకు వెళ్లే శ్రిష్టి వరల్డ్ స్కూల్, ఉదయం 9:00 నుండి 12:00 నిమిషాల వరకువరకు పేరెంట్- టీచర్ సమావేశంను నిర్వహించింది. ఇది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య గాఢమైన అనుసంధానాన్ని పెంపొందించే వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉచిత దంత పరీక్ష శిబిరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది . రాయల్ డెంటల్ మరియు ఇంప్లాంట్ క్లినిక్ వ్యవస్థాపకురాలు, బంగారు పతకం విజేత డాక్టర్ తేజస్వి గ్రేడ్ 2 నుండి 5 విద్యార్థుల కోసం ఉదయం 9:30 నుండి 11:30 నిమిషాల వరకు తన సేవలను అందించారు. చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే విధంగా ఇది ఆచరణాత్మక అవగాహన కలిగించే కార్యక్రమంగా నిలిచింది.

ఈ ఆరంభానికి ప్రేరణ ఇచ్చిన డైరెక్టర్ పి. సుశీలా రాణి కి ప్రత్యేక అభినందనలతో పాటు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మేఘనా కంభం సేవలకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.. బాల్య దశలో విద్యాభివృద్ధి కార్యక్రమాలకు ఆమె చేస్తున్న కృషి, శ్రిష్టి స్కూల్ విద్యా దృష్టికోణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతోంది.

విద్యతో పాటు ఆరోగ్యాన్ని సమపాళ్ళలో చూసే ఈ ప్రణాళికలు, శ్రిష్టి వరల్డ్ స్కూల్ యొక్క సర్వతోముఖాభివృద్ధిపై దృష్టిని ప్రతిబింబిస్తున్నాయి.

# ధర్నాలు, ర్యాలీలు,సమావేశాలకు అనుమతులు తప్పనిసరి



విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు




**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జులై 12** :విజయనగరం సబ్ డివిజన్ పరిధిలో ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు, రోడ్ షోలు నిర్వహిం చాలంటే సంబంధిత వ్యక్తులు ముందస్తుగా పోలీసుశాఖ అనుమతి పొందాలని విజయన గరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ 30 పోలీసు చట్టం-1861, నెల రోజులపా టు అమలులో ఉంటుందన్నారు. ఈ చట్టం ప్రకారం విజయనగరం సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ చట్టం-1861లోని సెక్షన్ 30 ప్రకారం ఊరేగింపులు, బహిరంగ సభలు, ర్యాలీలు, ధర్నాలు మొదలైన వాటి నిర్వహణకు ముందస్తు అనుమతులు తప్పనిసరన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ప్రశాంతత దృష్ట్యా, వివిధ రాజకీయ పార్టీలు/సమూహాలు/సంస్థలు ఊరేగింపులు, సమావేశాలు, ధర్నాలు, బంద్ పిలుపులు, రోడ్లపై మరియు రోడ్డు పక్కన గుమిగూడటం, రోడ్ షోలు నిర్వహించే అవకాశం ఉంది. ఒకేసారి, ఒకే చోట రోడ్ షోలు మరియు ఊరేగింపులు నిర్వహించినప్పుడు శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి వివిధ పార్టీలు/సమూహాలు నిర్వహించే ఇటువంటి బహిరంగ సభలు లేదా ఊరేగింపులను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.శాంతిభద్రతలు మరి యు ప్రజల ప్రశాంతత దృష్ట్యా, ఊరేగింపులు, బహిరంగ సభలు, ర్యాలీలు మరియు ధర్నాలు మొదలైన వాటికి విజయనగరం సబ్-డివిజనల్ పోలీస్ అధికారి నుండి ముందస్తు అనుమతి లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు.

కావున, ప్రజలు గమనించాలని, తప్పనిసరిగా ముందస్తు అనుమతులు పొందాలని డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు కోరారు.

# 12 ఎం ఎల్ డి మంచినీటి శుద్ధి కర్మాగారం, సిద్ధార్థ నగర్లో సమస్యలను తక్షణం పరిష్కరించాలి





**గాజువాక :పెన్ పవర్, జూలై 12:** జి.వి.ఎం.సి. నీటి సరఫరా విభాగం ఎస్ ఈ కే.వి .ఎన్ .రవి తో ప్లాంట్ ను 87 వ వార్డు కార్పొరేటర్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం సందర్శించారు.

గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో 12 ఎం ఎల్ డి ట్రీట్మెంట్ ప్లాంట్ ను సందర్శించిన టీ.డీ.పీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం నీటి సరఫరా విభాగం

ఎస్ ఈ కె.వి.ఎన్ రవి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న 12 ఎం ఎల్ డి ట్రీట్మెంట్ ప్లాంట్ 86,87 వార్డు లకు మంచినీటి సరఫరాను అందిస్తుంది. నివాసితులు యొక్క వినియోగం పెరగడం వల్ల ప్రస్తుత నీటి సరఫరా సామర్థ్యం సరిపోవడం లేదని, ఎంవివి అండ్ ఎం కె పార్క్ మరియు అభిరామ్ కన్స్ట్రక్షన్ లాంటి పెద్ద పెద్ద అపార్ట్మెంట్లకు నీళ్లు ఇవ్వాలి అంటే మరో 12 ఎం ఎల్ డి మంచినీటి శుద్ధి కర్మాగారం అవసరమని ఈ సమస్యను పరిష్కరించ మనీ టి.డి.పి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు జరిగిన జీ.వీ.ఎం.సీ.కౌన్సిల్ సమావేశంలో మాట్లాడడం జరిగింది. పాత 12ఎంఎల్ డిప్లాంట్లో ఉన్న సమస్యలు క్లారిఫెయిర్ బ్రిడ్జి పనిచేయటం లేదు, ఆలం మిక్స్ చేసే ఫ్యాన్లు మరియు మోటర్లు పనిచేయట్లేదని, ప్రస్తుతం ఉన్న ఆరు మోటర్లకు నాలుగు మోటర్లే పనిచేస్తున్నాయని, ప్రస్తుతం ఉన్న ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీ సరిపోనందున దాని ప్లేస్ లో కొత్త ట్రాన్స్ఫార్మ ఆర్చుమని, ప్రతి సంవత్సరనాకు ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ కొరకు 19. 80 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్న ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ వారు మెయింటెన్స్ సరిగా చేయడం లేదు అని నివేదిక సమర్పించగా వారి ఆదేశాల మేరకు సంబంధించిన అధికారులు 87 వ వార్డు సిద్ధార్థ నగర్ లో గల ఎం ఎల్ డి మంచినీటి శుద్ధి కర్మాగారంను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సాగి విజయరామరాజు, అధికారులు ఈ.ఈ పి.శ్రీనివాస ప్రసాద్, డిప్యూటీ ఈఈ బి.డి శ్రీనివాస్, ఏ ఈ పి కేదార్నాథ్, వాటర్ డిపార్ట్మెంట్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సత్యసాయి సేవ సంస్థ కు విరాళం..

ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి.






**గుమ్మలక్ష్మీపురం జులై 12. పెన్ పవర్.**జియ్యమ్మవలస మండలం,జియ్యమ్మవలస గ్రామంలో భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సంస్థ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ %డ% కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి మందిర నిర్మాణం నిమిత్తం 50,000 రూపాయలు విరాళంగా సత్య సాయి సేవా సంస్థ భజన మండలి సభ్యులకు అందించారు.ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు విరాళం ఇవ్వడం చాలా సంతోషకరమని ఆనందం వ్యక్తం చేస్తూ ఏ అవసరం వచ్చిన నాకు తెలియజేయండి నేనున్నాను అని సత్యసాయి సేవ సమస్త భజన మండలి సభ్యులతో ఎమ్మెల్యే అన్నారు.ఆమె తో పాటు ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి,గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, కలిసేటి కొండయ్య తెలుగుదేశం పార్టీ నాయకుడు కోల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రఫీ ఆధ్వర్యంలో ఘనంగా 66వ వార్డు లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**గాజువాక: పెన్ పవర్,జూలై 12:**జీవీఎంసీ 66 వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం 203 బూత్ 205 బూత్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పేద ప్రజలకు అందుతున్నాయని ఆంధ్ర రాష్ట్రంలో గతంలో కన్నా ఇప్పుడు అభివృద్ధి సంక్షేమం వైపు దూసుకెళ్తుందని అన్నారు . గాజువాక నియోజవర్గంలో పల్లా శ్రీనివాస్ నాయకత్వంలో పలు సంక్షేమ కార్యక్రమాలు ,అభివృద్ధి కార్యక్రమాలు ,గాజువాక హౌస్ కమిటీ కూడా క్లియర్ అయిందని ,అందరికీ తల్లి వందనం వచ్చిందని ,అభివృద్ధి కూడా జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో 66 వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ మరియు అన్వర్ వల్లి లక్కోజి లక్ష్మణరావు సాలెహిన్ సాయిరాం వంశీ హర్షద్ బాబు గౌస్ తదితరులు పాల్గొన్నారు.ం

# నిమ్మకు నీరెత్తినట్లు ఉంది సేంద్రియ పాలిటెక్నికల్ కళాశాల వ్యవహారం

ప్రభుత్వానికి చింతపల్లి అంటే చిన్న చూపా



**చింతపల్లి పెన్ పవర్ జులై 12:-**చింతపల్లి సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రవేశాలు ఈ సంవత్సరం నుంచి రద్దుచేస్తున్నారు అనే సమాచారం తెలియగా ఉపాధ్యాయులు ముర్ల రమణ గెమ్మెల మోహన్ రావు పాలిటెక్నికల్ కాలేజ్ కి వెళ్లి వివరాలు సేకరించడం జరిగింది.స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి సమస్యకు పరిష్కారం దిశగా ప్రయత్నం చేయాలని నిర్ణయం చేయడం జరిగింది. తదుపరి కార్యాచరణ సోమవారం ప్రారంభించాలని, రద్దు చేయబడిన కాలేజీ మరలా పునరుద్ధరించే విధంగా అందరిని కలుపుకొని అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసిపోరాటం చేయాలని నిర్ణయం చేయడం జరిగింది.చింతపల్లి అసెంబ్లీ నియోజకవర్గం,ఐ టి డి ఎ కార్యాలయం,ట్రైబల్ యూనివర్సిటీ డైరీ ఫారం, పాలకేంద్రం పట్టుపురుగుల ఫారంఇలా ప్రభుత్వ సంస్థలుఒక్కొక్కటిగావేరేప్రాంతాలకుతొలగిపోతున్నాయి.కొన్ని రద్దు అవుతున్నాయి.
భవిష్యత్ లోఇంకా నష్టం జరగక ముందేచేతులు కాలక ముందే ఆకులు పట్టుకోవాలినాయకులు అనబడేవారందరుపార్టీలకు అతీతంగా కలిసి, ఏకమయ్యి,భవిష్యత్ లో నష్టం జరగకుండా చూడవలసిన భాధ్యత మనందరి పైనా ఉంది

# డ్రోన్ సహాయంతో ఓ పెన్ డ్రింకింగు రైడ్స్ పై డ్రోన్స్ నిఘా నిర్వహించిన పోలీసులు

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**

**జామి, పెద మానపురం శివారు ప్రాంతాల్లో ఓ పెన్ డ్రింకింగుపై వారిపై డ్రోన్స్ నిఘా**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జులై 12** :విజయనగరం జిల్లా జామి పోలీసు స్టేషను పరిధిలోని భీమసింగి, పెద మానపురం పోలీసు స్టేషన్ లోని మానాపురం సంత శివారు ప్రాంతాల్లో జూలై 11న ఓపెన్ డ్రింకింగు చేస్తున్న వారిపై పోలీసులు డ్రోన్స్ సహాయంతో రైడ్స్ నిర్వహించి, ఓపెన్ డ్రింకింగుకు పాల్పడుతున్న 7గురిని అదుపులోకి తీసుకొని, వారిపై కేసులు నమోదు చేసారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ – జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై ఆకస్మికంగా దాడులు నిర్వహించేందుకు గత కొన్ని మాసాలుగా డ్రోన్స్ ను వినియోగిస్తున్నా మన్నారు. ఇందులో భాగంగా జూలై 11న సాయంత్రం జామి మండలం భీమసింగి శివార్లలోని లే-అవుట్ లోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై డ్రోన్స్తో నిఘా ఏర్పాటు చేసామన్నారు. డ్రోన్స్ ప్రయోగించి, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న వారినిగుర్తించి, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారిపై ఓపెన్ డ్రింకింగు కేసులను నమోదు చేసామని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా మానాపురం సంత వద్ద కూడా డ్రోన్స్ సహాయంతో ఓపెన్ డ్రింకింగ్ కు పాల్పడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని, వారిపై మూడు కేసులను నమోదు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.



నేర నియంత్రణలోను, శివారు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు డ్రోన్స్ ను వినియోగించాలని, శివారు ప్రాంతాలపై నిఘా పెట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

# జోసెఫ్ మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు



**గాజువాక పెన్ పవర్, జూలై 12:**జూలై 11 తేదీ సాయంత్రం సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు సిద్ధార్థ నగర్ నివాసముంటున్న జోసఫ్ మరణం టిడిపి తీరని లోటని పార్టీ శ్రేణులు వ్యాఖ్యానించాయి.ఆయన పారిదేహం జూలై 12వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు తెలుగుదేశం పార్టీ జెండా కప్పి అంత్యక్రియలకు తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బొండా జగన్నాథం,జోసఫ్ కుమారుడు పాల్. హాస్పిటల్ కమిటీ చైర్మన్ రాజన్ రాజు, సెక్రెటరీ ప్రకాష్,కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ,కదుపుట్ల శ్రీను, జాన్ రమేష్, బలిరెడ్డి నగేష్,సుందర సునీల్, దాలయ్య,టీవీఎస్ మూర్తి,యిర్ల దేవుడు,చర్చ్ పాస్టర్స్, సిద్ధార్థ నగర్ వాసులు. తదితరులు పాల్గొనడం జరిగింది.

# పార్టీ మారే ప్రసక్తే లేదు

- నిరాధార కథనాలను నమ్మవద్దు
- మాజీ రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు
- కార్యకర్తలంతా క్షేత్ర స్థాయిలో పాలన సంబంధ వైఫల్యాలు వివరించాలి
- సోషల్ మీడియాను ఆయుధంగా చేసుకుని క్రియాశీలక రాజకీయాలలో మాట తప్పిన నైజాన్ని టీడీపీ సర్కారు మోసాన్ని ప్రజలకు వివరించాలి
- శ్రీకాకుళం నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం




**శ్రీకాకుళం : పెన్ పవర్,జూలై 12:** అత్యంత వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాను టీడీపీ ఎప్పటికప్పుడు మోసం చేస్తూనే ఉందని, ఈ ప్రాంత అభివృద్ధిపై అస్సలు దృష్టి సారించిన సందర్భం ఒక్కటంటే ఒక్కటి కూడా లేదని మాజీ రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు ఆవేదన చెందారు. స్థానిక వైఎస్సార్ కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది కాలం పాలనలో కనీసం వెయ్యి కోట్లు కూడా ఈ ప్రాంతం అభివృద్ధికి కేటాయించలేకపోయారు. ఆయనకు ఈ జిల్లా అభివృద్ధి పట్టదం లేదు. మీరంతా కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అంటున్నారు. కానీ ఇది కూటమి ప్రభుత్వం కాదు టీడీపీ ప్రభుత్వం అని మాత్రమే వ్యవహరించాలి. పవన్ కళ్యాణ్ గారు గొంతు విప్పి మాట్లాడలేకపోతున్నారు. బీజేపీ అయితే ఎన్నికలకు ముందే చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టోతో మాకేంటి సంబంధం అని సభాముఖంగానే వాళ్ల నాయకులు సైడ్ అయిపోయారు. అంటే ఇది టీడీపీ ప్రభుత్వం. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాల్సింది ఎవరు ? అసలు మాట్లాడాల్సింది ఎవరు ? మీరు.. మీరు అంటే కార్యకర్తలు. సోషల్ మీడియాను కేంద్రంగా చేసుకుని దాన్నొక ఆయుధంగా చేసుకుని మీరంతా పనిచేయాలి. ముఖ్యంగా గుడ్ మార్నింగులు, గుడ్నైట్ లు చెప్పడం కాదు పార్టీ విధివిధానాలు, అలానే టీడీపీ పాలన సంబంధ వైఫల్యాలు వీటి గురించి ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి. చాలా మంది వీటిపై ఇంకా దృష్టి సారించడం లేదు. పాలన పరంగా ఆ రోజు నుంచి ఈరోజు వరకూ ఏడు దశాబ్దాలకు పైగా పార్టీలకు అతీతంగా ఈ ప్రాంతం అన్యాయానికి గురి అవుతూనే ఉంది. మన దాహార్తి తీర్చే ఏళ్ల పంటలకు నీళ్లిచ్చే వంశధార ప్రాజెక్టు పూర్తికే యాభై ఏళ్లు పట్టిందంటే మీరంతా అర్థం చేసుకోవాలి. పాలకులకు మన ప్రాంతం అంటే ఎంతటి ప్రేమో అన్నది. అలానే ఆ రోజు కానీ ఈరోజు కానీ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పూర్తి దృష్టి సారించి ఆఫ్ షోర్, తోటపల్లి, నారాయణపురం వంటి ప్రధాన ప్రాజెక్టులకు నిధులు ఇచ్చింది వైఎస్సార్, జగన్మోహన్ రెడ్డి. వీళ్లిద్దరే ఈ ప్రాంతం కోసం నిధులు కేటాయించారు.
ముఖ్యంగా మన పాలకులకు ఈ ప్రాంతంపై పట్టింపు లేదు అనేందుకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. నేను వ్యక్తిగత విమర్శలు చేయను విధాన సంబంధం అయిన విమర్శలు మాత్రమే చేస్తాను. పార్టీ ఆదేశిస్తే పార్లమెంట్ కు పోటీ చేస్తా. లేదా నా బదులు మరొకరికి నాయకత్వం ఇస్తే వారికి మద్దతు ఇస్తూ ప్రోత్సహిస్తూ పనిచేస్తా. నేను పార్టీ మారుతానని ఇప్పటికే పలు వార్తలు వచ్చాయి. కానీ అవన్నీ నిజం కావు.
నా సైన్యాన్ని వదిలి వాళ్లతో మాట్లాడకుండా రాజకీయ రంగంలో యుద్ధం ఎలా చేయగలను. మీరంతా ఒక్కసారి ఆలోచించాలి. మీరు ప్రభుత్వానికి బాకాలు ఊదే పత్రికలను చదవవద్దు. నిరాధార కథనాలు నమ్మవద్దు. వాటి కారణంగా నిజానిజాలు తెలియవు. ఇవాళ ఒక్కో పత్రిక వెనుక ఒక్కో యాజమాన్యం ఉంది. వాళ్ల ఆలోచనలకు అనుగుణంగానే అవి నడుస్తున్నాయి. ఆవిధంగా కాకుండా నిజానిజాలు తెలుసుకుని, నిర్ధారించుకుని ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు కృషి చేయండి. నేను రాలేదు నేను రాలేదు అని అనడం కాదు. నేను తప్పక వస్తాను. మీరు క్షేత్ర స్థాయిలో పనిచేయడం అన్నది ఎంతో ముఖ్యం. ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమంలో 1000 మందిని భాగం చేస్తే, ఎన్నికల నాటికి లక్ష మంది అవుతారు. ఆ రోజు సచివాలయ వ్యవస్థలో నిష్పక్షపాతంగా పోస్టింగులు ఇచ్చాం. కానీ ఇవాళ బదిలీల పేరిట ముడుపులు చెల్లిస్తే కానీ పని కావడం లేదు. ఆ రోజు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సచివాలయంలో ఉద్యోగ అవకాశం ఇచ్చాం. రాజకీయ అవినీతికి తావులేకుండా ఆ రోజు పనిచేశాం. కానీ ఇప్పుడు డబ్బులు చెల్లిస్తే కానీ బదిలీలు కావడం లేదు. డబ్బులు చెల్లించి పోస్టులు వేయించుకుంటున్న వైనం వెలుగు చూస్తోంది. ఎన్నికల ముందే చెప్పం వలంటీర్లు ఎవ్వరైనా టీడీపీకి ఓటు వేస్తే బోడి గుండు మిగులుతుంది అని..ఇవాళ అదే జరిగింది. ప్రజలను నిలువునా మోసం చేసిన ఈ ప్రభుత్వం ఎల్లకాలం ఉండదు. జగన్ మరింత బలపడితే ఈ కూటమిలో ఉన్న నాయకులు రేపటి వేళ మనతో కలిసి వస్తారు. మీరంతా కలిసి పనిచేయండి. గ్రామాలలో పార్టీ బలోపేతానికి కృషి చేయండి. ఆ రోజు టీడీపీ విడుదల చేసిన మ్యానిఫెస్టో ఏంటి అన్నది క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చేస్తే తెలిసిపోతుంది. కనుక ఇందుకు అనుగుణంగా పనులు అవుతున్నాయా ? లేదా ? అన్నది గుర్తించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లండి. మీరు ఎంతమందిని చైతన్యవంతులను చేశారు.. క్షేత్ర స్థాయిలో పార్టీకి ఉన్న పట్టు ఎంత అన్నవి నివేదిక రూపంలో పార్టీకి అందజేయండి. అని మాజీ మంత్రి ధర్మాన అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్, వైఎస్ఆర్సిపి పార్లమెంటరీ పరిశీలకులు కుంభ రవిబాబు, ఎమ్మెల్సీ నర్తు రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు మెంటాడ పద్మావతి, గేదెల పురుషోత్తం, యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు, కార్యక్రమం అధ్యక్షులు చిట్టి జనార్దన్ రావు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు అంధవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు సాడు వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవిని కలిసిన బడేవారిపాలెం వాసి బొమ్మల చిరంజీవి

## నా జీవితం ధన్యమైంది బొమ్మల చిరంజీవి





**కందుకూరు పెన్ పవర్, జూలై 12**

తన అభిమాన నటుడు మెగాస్టార్ చిరంజీవి ని కలవడం, చిరంజీవి తనతో రెండు గంటలు గడపటం తన జీవితంలో మధుర క్షణాలని, తన జీవితం ధన్యమైందని బడే వారి పాలెం గ్రామానికి చెందిన బొమ్మల చిరంజీవి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎప్పటినుంచో తన అభిమాన నటునైనా మెగాస్టార్ చిరంజీవిని ఎలాగైనా కలవాలని సంకల్పం బొమ్మల చిరంజీవి కల శనివారం నెరవేరింది. తన నూతన గృహప్రవేశం రోజున దేవుని చిత్రపటానికి బదులు తన ఇష్ట దైవమైన మెగాస్టార్ చిరంజీవి ఫోటో పెట్టుకుని గృహప్రవేశం చేసిన వీరాభిమాని బొమ్మల చిరంజీవి. అటువంటి చిరంజీవి ఈరోజు హైదరాబాదులో సినీ నటుడు చిరంజీవి ఇంట్లో వారిని కలవడం వారితో సుమారు రెండు గంటల పాటు సినీ నటుడు చిరంజీవి గడిపాడు. కొన్ని అనారోగ్య కారణాల వలన బొమ్మల చిరంజీవి భార్యకు కాళు సచ్చుబడిపోవడంతో వీల్ చైర్ లోనే తన అభిమాన నటుడు చిరంజీవి వద్దకు తీసుకెళ్లాడు. తాను చిరంజీవి లాగా ప్రతిపాటకి వేసిన డాన్స్ ను చిరంజీవికి చూపించారు. మెగాస్టార్ చిరంజీవి బొమ్మల చిరంజీవిని అభినందించాడు. అనంతరం వారి కుటుంబ సభ్యులన బొమ్మల చిరంజీవి తండ్రి, వారి కూతురుతో సినీ నటుడు చిరంజీవి ఫోటో దిగి గుర్తుగా బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా బొమ్మల చిరంజీవి మాట్లాడుతూ తన ఇష్టదైవమైన సినీ నటుడు చిరంజీవిని కలవడం తన జీవితంలో మరుపురాని సంఘటన అని, తన జన్మ దన్యమైందని ఆనందభాష్పాలు కార్చాడు. ఈ కార్యక్రమంలో పోనుగోటి రాజా, బీరకాయల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధి టిడిపి లక్ష్యం



**కందుకూరు పెన్ పవర్, జూలై 12**

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి టిడిపి లక్ష్యమని టిడిపి నాయకులు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలు మేరకు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. అన్ని పథకాలు అందుతున్నాయా లేదా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు గ్రామ పార్టీ అధ్యక్షులు వంకదారి శ్రీనివాసులు గ్రామ నాయకులు వీరారెడ్డి మాలకొండ రెడ్డి మోహన్ రెడ్డి వంకదారి శ్రీను శ్రీరాములు శ్రీనివాసులు రెడ్డి రమణారెడ్డి నర్సింగరావు సుబ్బారెడ్డి గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు . కందుకూరు మండల్ నాయకులు గుళ్ళ శ్రీనివాసులు, తిరుపతి స్వామి, రెబ్బవరపు మాల్యాద్రి, రావుల రవి, ఈదర నరసయ్య, రాయపాటి శ్రీనివాసులు, బైరపనేని రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# 22వ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం



**కందుకూరు పెన్ పవర్, జూలై 12**

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం 22 వార్డు సుల్తాన్ మొ హిద్దీన్ నగర్ లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా ఏమన్నా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని కూటమి ప్రభుత్వం మీద వారి అభిప్రాయాలను సేకరించి నమోదు చేశారు.తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, పెన్షన్లు సకాలంలో అందుతున్నాయని ప్రజలు వారి సంతోషాన్ని తెలియజేశారు. మన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు షేక్ రఫీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సుపరిపాలన చంద్రబాబు తోనే సాధ్యం

## టిడిపి నాయకుడు అల్లం వెంకటేశ్వర్లు

**కందుకూరు పెన్ పవర్, జూలై 12**

సుపరిపాలన చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని టిడిపి సీనియర్ నాయకుడు అల్లం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఓగూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అన్ని పథకాలు అందుతున్నాయా లేదా ప్రజల నుంచి సమాచారం ఈ కార్యక్రమంలో నాయకులు బోగినేని వెంకటేశ్వర్లు, అల్లం వెంకటేశ్వర్లు, చల్లా కొండయ్య, చల్లా సురేష్, చల్లా ఆంజనేయులు, దివి సుబ్బారావు, చల్లా మహేంద్ర, చల్లా శివరాం, కుందురు భాస్కర్, భోగినేనిమణి తదితరులు పాల్గొన్నారు.




# వీడే మన వారసుడు సినిమా సక్సెస్ కావాలి

## పట్టణ ఎస్ఐ శివ నాగరాజు




**కందుకూరు పెన్ పవర్, జూలై 12**

కందుకూరు ప్రాంతం వాసి తీసిన వీడే మన వారసుడు సినిమా విజయవంతం కావాలని పట్టణ ఎస్ ఐ శివ నాగరాజు అన్నారు. శనివారం పట్టణంలోని ఆదిత్య గ్రాండ్ రెస్టారెంట్లో ఈనెల 18న విడుదలతున్న సందర్భంగా సినీ ప్రమోషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శివ నాగరాజు మాట్లాడుతూ సినిమాతో పాటు మంచి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న ఉప్పు రమేష్ ను అభినందించారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదం జరిగినప్పుడు తలకు తీవ్ర గాయాలు కావడంతో అనేకమంది చనిపోతున్నారని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని హెల్మెట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సినిమా విజయవంతం కావాలని ఉప్పు రమేష్ కు సినిమా యూనిట్ సభ్యులందరికీ శివ నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్మాత, దర్శకుడు, హీరో రమేష్ మాట్లాడుతూ డబ్బు సంపాదన కోసం సినిమా రంగంలోకి రాలేదని తన ద్వారా సమాజానికి మంచి జరగాలని ఉద్దేశంతో సినిమా తీసినట్లు తెలిపారు. సినిమాలో ముఖ్యంగా మూడు అంశాలను ప్రస్తావించినట్లు తెలిపారు.రైతుల కష్టాలు, బాల్యవివాహాలు, విద్యార్థుల చెడు ప్రవర్తన కు ఎలా ఆకర్షితులవుతున్నారు అనే అంశాలను ప్రధానంగా ప్రస్తావించినట్లు తెలిపారు. మా సినిమా ద్వారా సమాజానికి మంచి మెసేజ్ ఇవ్వాలని ఉద్దేశంతో సినిమా తీసినట్లు తెలిపారు. సినిమా ను కందుకూరు, సింగమనేని పల్లె, కోవూరు ప్రాంతాలలో సినిమా తీసినట్లు తెలిపారు.ఈనెల 18వ తేదీన కందుకూరులోని కోటేశ్వర థియేటర్, పోకూరు, గుడ్లూరు థియేటర్లలో సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు. నటుడు ఆనంద్ భారతి మాట్లాడుతూ ఈ సినిమాను తాను చూశానని ఎలాంటి అనుభవం లేకుండా ఉప్పు రమేష్ ఈ సినిమా తీయడం ఆశ్చర్యానికి గురి చేసిందని సినిమా చాలా బాగా వచ్చిందని అన్నారు. ఈ సినిమాలో తాను కూడా ఒక క్యారెక్టర్ వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు శర్వాణిమోహన్, కిషోర్, వెంకటేష్, రజిని తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థిని చదువు కోసం ఎమ్మెల్యే ఇంటూరి ఆర్థిక సహాయం

## 25 వేల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థి అర్షియాజ్ కు అందజేత



**కందుకూరు పెన్ పవర్, జూలై 12**

మండలంలోని ఓగూరు గ్రామానికి చెందిన పేద విద్యార్థిని షేక్ అర్షియాజ్‌కు చదువుకు 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అందజేశారు.ఇటీవల జరిగిన 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థిని అర్షియాజ్, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతిలో 600కి 577 మార్కులు సాధించి మండలంలో రెండవ స్థానం పొందింది. ఆమె ప్రతిభకు గుర్తింపు లభించి నూజివీడు ట్రిబుల్ ఐటీలో ఉచిత సీటు లభించింది. కానీ కుటుంబ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉండడంతో చదువును కొనసాగించలేని పరిస్థితిని గుర్తించిన ఎంబీఏ నాగూర్ బాబు, ఇస్లాం దూదేకుల కమిటీ (కువైట్-ఇండియా, రాజంపేట) వారి ద్వారా విద్యార్థి చదువు కొరకు 25,000 ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి చేతుల మీదుగా కందుకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విద్యార్థికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం అందించిన ఇస్లాం దూదేకుల కమిటీ సభ్యులను అభినందించారు. విద్యార్థి అర్షియాజ్ చదువు కోసం ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. విద్యార్థిని అర్షియాజ్ మాట్లాడుతూ, ఈ ఆర్థిక సహాయం నా ఉన్నత విద్యాభ్యాసానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, నాకు సహాయం చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి, ఇస్లాం దూదేకుల కమిటీ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంబీఏ నాగూర్ బాబు, నరసింహారావు, రామకృష్ణ, జిల్లెలముడి మస్తాన్, ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యానికి ప్రాణవాయువుగా సీఎం రిలీఫ్ ఫండ్-ఎమ్మెల్యే నజీర్



**పెన్ పవర్, గుంటూరు, జులై: 12**

అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన అభాగ్యులకు ఆపన హస్తంగా మారిన సీఎం రిలీఫ్ ఫండ్ తోడై నిలిచింది అనారోగ్యంతో అనుకొని ఆపద చుట్టముడితే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నజీర్ రూపంలో తమ కష్టం తీరిందని రాష్ట్రానికే కాకుండా ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉంటూ పేదల పెన్నిధిగా మారారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నజీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరి అనారోగ్యానికి ప్రాణవాయువుగా సీఎం రిలీఫ్ ఫండ్ కాపాడుతుందని వారి కుటుంబాల్లో తిరిగి సంతోషాన్ని చూస్తున్నామని తెలియజేశారు. 12వ డివిజన్ కూటమి ప్రెసిడెంట్స్ కొణిదె దుర్గాప్రసాద్ మరియు అబ్దుల్ సలీం మాట్లాడుతూ 12వ డివిజన్ మోడల్ డివిజన్ గా ఉంచడంతోపాటు ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే ఎటువంటి సమస్య ఉన్న ముందుండి పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నారు 12వ డివిజన్లో పలువురికి ఎమ్మెల్యే నజీర్ చేతుల మీదగా చెక్కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఆఫీస్, టిడిపి సీనియర్ నాయకులు జాదాబాయ్, అన్వర్, జనసేన వైస్ ప్రెసిడెంట్ ఫయాజ్, సెక్రెటరీ శివసుందర్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఇంటి నివేశ స్థలం మంజూరుకి సచివాలయంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.. తాసిల్దార్ జె విజయశ్రీ

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 12**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారిచే హౌసింగ్ ఫర్ ఆల్ స్కీమ్ లో భాగంగా ఇంటి నివేశ స్థలం లేని నిరుపేదలందరూ కూడా మీ గ్రామ సచివాలయం ద్వారా ఇంటిని వేశన స్థలము మంజూరు కై అర్జీని దాఖలు పరుచుకోవాల్సిందిగా ఎడ్లపాడు మండల తహసీల్దార్ విజయశ్రీ ఒక ప్రకటన లో ప్రజలను కోరారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇంటి స్థలం లేని వారు ఇంటి స్థలం కోసం అర్జితోపాటు కుటుంబమునకు జారీ కాబడిన రేషన్ కార్డు, కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను జతపరచవలసినది గా ఆమె తెలియజేశారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## రూ 7 లక్షల 54 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఆనందబాబు





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 12**

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన వేములపల్లి ఫణి రత్న కిషోర్,చుండూరు మండలం చుండూరు గ్రామానికి చెందిన గొర్రెపాటి వెంకట రెడ్డి లు అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్సలు చేఇంచు కున్నారు.చికిత్సల కోసం అయిన; బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి; పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో వేములపల్లి ఫణి రత్న కిషోర్ కు రూ 5,84,682 లు గొర్రెపాటి వెంకట రెడ్డి కి రూ 1,69,417 లు మొత్తం రూ 7,54,099 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు; చెక్కుల రూపం లో అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు శనివారం అందించారు.

# పెన్ పవర్

## గుంటూరు । బాపట్ల । పల్నాడు

# పేదల ఆరోగ్యం... ఆనందమే ప్రత్తిపాటి ఫౌండేషన్‌కు ముఖ్యం

**పలు ఆసుపత్రులతో కలిసి ప్రత్తిపాటి ఫౌండేషన్ పేదలకు నాణ్యమైన వైద్యసేవలు ఉచితంగా అందిస్తోంది : ప్రత్తిపాటి**

**36 ఉచిత వైద్యశిబిరాలతో లక్షలమందికి కంటిచూపు, ఇతర వైద్యసేవలు అందించింది : ప్రత్తిపాటి**

**త్వరలో తిరుపతి బర్డ్స్ ఆసుపత్రితో కలిసి కీళ్ల మార్పిడి వైద్యశిబిరం నిర్వహించనుంది : ప్రత్తిపాటి**

**వ్యాపారవేత్త అరవిందకుమార్ సాయంతో 42 రకాల వైద్యపరీక్షలుచేసే అత్యాధునిక యంత్రాన్ని తాజాగా ప్రజలకోసం అందుబాటులోకి తీసుకొచ్చింది :ప్రత్తిపాటి**













**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 12:**

ప్రజలకు మెరుగైన కంటివైద్యం అందించించాలన్న సదాశయంతో ప్రభుత్వం కొన్ని వైద్యసంస్థలతో కలిసి మెరుగైన వైద్యసేవలు అందిస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శంకర్ నేత్రాలయం వంటి ఆసుపత్రులు ప్రజలకు అందించే సేవల్లో ప్రభుత్వ తోడ్పాటు కూడా ఉందన్నారు. కంటి ఆపరేషన్లు చేయించుకునే ఒక్కో వ్యక్తికి ప్రభుత్వం రూ.2వేల ఆర్థిక సాయం అందిస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన 36వ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీమంత్రి, 35వ వైద్యశిబిరంలో ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచిత కళ్లద్దాలు అందించారు. అనంతరం దండమూడి హెల్త్ ఆఫీస్ సర్వీస్ (డీ.హెచ్.ఓ.ఎస్) వారు అందుబాటులోకి తీసుకొచ్చిన అధునాతన వైద్యపరీక్షల యంత్రాన్ని ప్రత్తిపాటి లాంఛనంగా ప్రారంభించారు. యంత్రంతో 42 రకాల వైద్యపరీక్షలు చేయవచ్చని, అతి తక్కువఖర్చుతోనే ప్రజలకు పరీక్షలు నిర్వహిస్తామని డీ.హెచ్.ఓ.ఎస్ డైరెక్టర్ దండమూడి అరవింద్ కుమార్, ఎమ్మెల్యే ప్రత్తిపాటికి తెలియచేశారు. పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేసే సాయంలో కొన్ని స్వచ్ఛందసంస్థలు.. దాతలు భాగస్వాములు కావడం నిజంగా అభినందనీయమన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఇప్పటివరకు శంకర్ నేత్రాలయం, మణిపాల్, కిమ్స్, సెంటినీ వంటి వైద్యసంస్థలతో కలిసి 36 వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. కంటి వైద్యశిబిరాల నిర్వహణతోనే ప్రజలకు ఎక్కువగా మేలు జరుగుతుందన్న ప్రత్తిపాటి, కుల..మతాలకు అతీతంగా పేదలకు సేవచేసే భాగ్యం ఫౌండేషన్ కు దక్కడం గొప్ప విషయమన్నారు. ఇకపై ఫౌండేషన్ నిర్వాహకులు ప్రతి 3 నెలలకు ఒక వైద్య శిబిరం నిర్వహిస్తారని ప్రత్తిపాటి చెప్పారు.

**రూ.700లకే 42 రకాల వైద్యపరీక్షలు.... 20 నిమిషాల్లోనే**

త్వరలోనే టీటీడీ ఆధ్వర్యంలోని బర్డ్ ఆసుపత్రితో కలిసి ఉచిత కీళ్లమార్పిడి చికిత్సలు కూడా చేయబోతున్నట్లు ప్రత్తిపాటి చెప్పారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ జగదీశ్ నేత్రత్వంలోని బృందం పేదలకు మోకాళ్ల సంబంధిత వైద్యసేవలు అందిస్తుందన్నారు. అరవింద్ కుమార్ 42 రకాల వైద్యపరీక్షలు చేసే యంత్రాన్ని ప్రజలకోసం అందుబాటులోకి తీసుకొచ్చారని, రూ.700లకే అన్నిరకాల వైద్యపరీక్షలు చేయించుకోవచ్చన్నారు. 42 వైద్యపరీక్షల సమాచారం కేవలం 20 నిమిషాల్లోనే రోగుల ఫోన్లకు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజల ఆరోగ్యపరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు.

**ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే నాయకుడు ఉండటం పేట ప్రజల అదృష్టం : అరవింద్ కుమార్ (డీ.హెచ్.ఓ.ఎస్ డైరెక్టర్)**

ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యమనే నాయకుడు మీకు దొరకడం నిజంగా పేట ప్రజల అదృష్టమని, మేం తయారుచేసిన మిషన్ గురించి చెప్పిన వెంటనే ప్రత్తిపాటి సంతోషించారని డీ.హెచ్.ఓ.ఎస్ డైరెక్టర్ అరవింద్ కుమార్ తెలిపారు. అలాంటి మిషన్లు మరిన్ని తయారుచేసి గ్రామీణ ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయాలని ప్రత్తిపాటి చెప్పడం చాలా సంతోషం కలిగించిందని అరవింద్ కుమార్ చెప్పారు. కార్యక్రమంలో శంకర్ ఆసుపత్రి శ్రీనివాసరావు, డాక్టర్ సుధీర్, మాజీ ఎమ్మెల్యే కందిమళ్ళ జయమ్మ, డాక్టర్ ముద్దన రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి కందుల రమణ, కంచర్ల శ్రీనివాసరావు, మారెళ్ళ అప్పారావు, పట్టణ సిఐ రమేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : యార్లగడ్డ

## కృష్ణా డెల్టాకి సకాలంలో సాగునీరు విడుదల చేసాం



**గన్నవరం, పెన్ పవర్, జులై 12**

రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తమ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ గత ఏడాదికాలంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికుల నుండీ అర్జీలు స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విన్న ఆయన వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన ధాన్యం బకాయిలను తాము అధికారం చేపట్టిన వెంటనే చెల్లించినట్లు చెప్పారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా రైతుల వద్ద నుండి 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, ధాన్యం సొమ్మును నెలలోపు రైతుల అకౌంట్లో జమ చేసినట్లు తెలిపారు. ఏడాది ప్రకృతి అనుకూలించడంతో కృష్ణా డెల్టాకు సకాలంలో సాగునీటిని విడుదల చేశామన్నారు. గత ఐదేళ్లుగా సాగునీటి కాలువల మరమ్మత్తులు చేపట్టకపోవడంతో కాలువలు పూడుకుపోయి రైతులకు సాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతుల ఇబ్బందులను గమనించిన తమ ప్రభుత్వం వర్షాలు ప్రారంభం కావడానికి ముందే పంట కాలువల మరమ్మతులు చేపట్టినట్లు వివరించారు. గన్నవరం నియోజకవర్గంలో సాగునీటి సంఘాల ద్వారా పంటకాలువల పూడికలు తీయించి సాగునీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతుల కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని అర్హత గల రైతులందరికీ ఈ పథకం వర్తింప చేస్తామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు వ్యవసాయ పనిముట్లు, స్ప్రేయర్లు తదితర యంత్ర పరికరాలు రాయితీ పై ఇస్తున్నట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో గ్రామీణ నీటిపారుదల శాఖ ద్వారా ఆధునీకరణ అభివృద్ధి పనులకు ఈ ఏడాది కాలంలో రూ.85 లక్షల ఖర్చు చేసినట్లు వివరించారు. పాడి రైతులకు సహాయం చేయూత నిచ్చేందుకు రూ. 3.26కోట్ల ఖర్చుతో 186 మినీ గోకులం షెడ్లు నిర్మించినట్లు యార్లగడ్డ వివరించారు. నియోజకవర్గ ప్రజలందరి సహకారంతో గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, దయాల రాజేశ్వరావు, కొలుసు రవీంద్ర, గొడ్డల చిన్న రామారావు, మండల ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోసూరి వెంకటేష్, అన్నే అంజి బాబు, అన్నే హరి కృష్ణ, మల్లంపాటి బన్ను, మూల్పూరి లక్ష్మి ప్రసాద్, గూడపాటి దుర్గ ప్రసాద్, కోనేరు సందీప్, ముల్పూరి భాను, జస్టి కిషోర్, రాష్ట్ర నాయకులు చిరుమామిళ్ల సుర్యం, గుడవల్లి నరసయ్య, అల్లా గోపాలకృష్ణ, దొంతు చిన్న, బొప్పన హరికృష్ణ, సర్నాల బాలాజీ, ఎంపీటీసీ సభ్యులు పడమట రంగారావు, కొమ్మరాజు సుధీర్, కసర్నేని రంగబాబు, పుట్ట సురేష్, తంగిరాల శ్రీనివాస్, తెలుగు యువత నాయకులు పరుచూరి నరేష్, కొసరాజు సాయిరాం, జనసేన నాయకులు చీమాట రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యో నారాయణో హరి

## పిహెచ్ సీ లో సిబ్బంది కొరత నామమాత్రపు వైద్యం

**పెన్ పవర్ కారంపూడి జూలై 12**

వైద్యో నారాయణ హరీ గా కారం పూడి పిహెచ్ సీ సిబ్బంది లేక సతమవుతూ వున్నారు. సిబ్బంది లేక అరకొరగా వుండడంతో పూర్తి స్తాయి వైద్య సేవలు మండల ప్రజలకు కనుమరుగు అవుతున్నాయి. కారం పూడి వైద్యశాల 24 గంటల వైద్య శాల కావడంతో చుట్టు పక్కల వున్న 24 గ్రామాల ప్రజలు వైద్యశాలకు రావడం పరిపాటిగా మారింది. సిబ్బంది కూడా విధులకు హాజరు కాకపోవడంతో ఉన్నతి అధికారులు కూడా పర్యవేక్షణ కరువైందని చెప్పవచ్చు. కారం పూడి పిహెచ్ సీ సిబ్బండి ఏనాడు అందుబాటులో లేకుండా నామమాత్రపు వైద్యం చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు .శుక్రవారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి పిహెచ్ సీ వైద్యశాలకు వచ్చాడు. పూర్తి స్తాయి వైద్యం చేయకుండానే పిహెచ్ సీ కి సంబంధం లేని వ్యక్తులు అరకొర వైద్య సేవలు అందించి గురజాల వైద్య శాలకు తరలించారు. తమ పరిస్థితి ఏమిటి అంటు క్షత గాత్రుడు అవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది మాత్రం తమకు ఏమి తెలియనట్టు ఆలోచలో పడ్డారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవి కుమార్ పిహెచ్ సీ లో సిబ్బంది కొరత వున్న మాట వాస్తవమే అని అన్నారు. వైద్య సేవలకు చర్యలు తీసుకుంటాం అని అన్నారు. క్షత గాత్రుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం అని అన్నారు.





## అనారోగ్యానికి ప్రాణవాయువుగా సీఎం రిలీఫ్ ఫండ్ -ఎమ్మెల్యే నజీర్



**పెన్ పవర్, గుంటూరు, జులై: 12**

అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన అభాగ్యులకు ఆపన హస్తంగా మారిన సీఎం రిలీఫ్ ఫండ్ తోడై నిలిచింది అనారోగ్యంతో అనుకొని ఆపద చుట్టముడితే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నజీర్ రూపంలో తమ కష్టం తీరిందని రాష్ట్రానికే కాకుండా ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉంటూ పేదల పెన్నిధిగా మారారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నజీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరి అనారోగ్యానికి ప్రాణవాయువుగా సీఎం రిలీఫ్ ఫండ్ కాపాడుతుందని వారి కుటుంబాల్లో తిరిగి సంతోషాన్ని చూస్తున్నామని తెలియజేశారు. 12వ డివిజన్ కూటమి ప్రెసిడెంట్స్ కొణిదె దుర్గాప్రసాద్ మరియు అబ్దుల్ సలీం మాట్లాడుతూ 12వ డివిజన్ మోడల్ డివిజన్ గా ఉంచడంతోపాటు ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే ఎటువంటి సమస్య ఉన్న ముందుండి పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నారు 12వ డివిజన్లో పలువురికి ఎమ్మెల్యే నజీర్ చేతుల మీదగా చెక్కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఆఫీస్, టిడిపి సీనియర్ నాయకులు జాదాబాయ్, అన్వర్, జనసేన వైస్ ప్రెసిడెంట్ ఫయాజ్, సెక్రెటరీ శివసుందర్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి నివేశ స్థలం మంజూరుకి సచివాలయంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి..

**తాసిల్దార్ జె విజయశ్రీ**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 12**


ఎడ్లపాడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారిచే హౌసింగ్ ఫర్ ఆల్ స్కీమ్ లో భాగంగా ఇంటి నివేశ స్థలం లేని నిరుపేదలందరూ కూడా మీ గ్రామ సచివాలయం ద్వారా ఇంటిని వేశన స్థలము మంజూరు కై అర్జీని దాఖలు పరుచుకోవాల్సిందిగా ఎడ్లపాడు మండల తహసీల్దార్ విజయశ్రీ ఒక ప్రకటన లో ప్రజలను కోరారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇంటి స్థలం లేని వారు ఇంటి స్థలం కోసం అర్జితోపాటు కుటుంబమునకు జారీ కాబడిన రేషన్ కార్డు, కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను జతపరచవలసినది గా ఆమె తెలియజేశారు.

## లైబ్రరీ సైన్స్ అధ్యాపక సంఘ సర్వ సభ్య సమావేశం

### డొక్కా మాణిక్య వర ప్రసాదరావు

**పెన్ పవర్, గుంటూరు, జిల్లా 12**

గుంటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు ) నందు లైబ్రరీ సైన్స్ అధ్యాపక సంఘ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా డొక్కా మాణిక్య వర ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సమావేశం లో లైబ్రరీ సైన్స్ అధ్యాపకులకు.. ప్రిన్సిపాల్ గా పదోన్నతులు ఇచ్చిన జిఓ 76 ని 12.3.2024 నుండి అమలు చేయాలనీ 8.7.2025 న హైకోర్టు కాంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ కేసు లో ఇచ్చిన ఆర్డర్ అమలు చేయాలనీ సర్వ సభ్య సమావేశం లో తీర్మానించి, డైరెక్టర్ శ్రీమతి క్రీతికా శుక్లా ని కోరారు. ఈ సమావేశం లో 26 జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో అధ్యాపకులు పాల్గొన్నారు. సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. తాతారావు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్. రమేష్ బాబు, సంఘ ఫైనాన్స్ సెక్రటరీ ఎమ్. వెంకట రంగయ్య పాల్గొన్నారు.




# మంచి చేసేవారిని ఆశీర్వదించి మీ జీవితాలు బాగుచేసుకోండి

**గతంలో రూ.4,200కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధిచేసినా కొత్తవారిని నమ్మి నష్టపోయారు**

**యడ్లపాడు మండలంలో రోడ్లు కూడా వేయని చరిత్ర మాజీ అవినీతి మంత్రిది.**

**రాష్ట్రాభివృద్ధి.. ప్రజలు మెచ్చే సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమన్న పవన్ వ్యాఖ్యలపై ప్రజలు ఆలోచించాలి.**

**తొలి అడుగులో భాగంగా పలుగ్రామాల్లో రూ.44 లక్షల అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి**







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 12:**

మంచి చేసేవారిని కాదని.. మిమ్మల్ని ముంచేవారిని నమ్మి గతంలో ఎంతో నష్టపోయారని, మరలా ఆ తప్పులు పునరావృతం కాకుండా ప్రజలు ఒకేమాటపై నిలిచి కూటమిప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. కొండవీడు కోట ఘాట్ రోడ్డు నిర్మించింది చంద్రబాబేనని, కోటను పర్యాటకంగా అభివృద్ధిచేస్తే చిలకలూరిపేట నియోజకవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. నాలుగేళ్లలో కొండవీడును మరింత అభివృద్ధి చేస్తానని ప్రత్తిపాటి చెప్పారు.

**రూ.44 లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు..**

**డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ప్రత్తిపాటి**

సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా శనివారం ఆయన లింగారావుపాలెం, కోట, సంతపేట, చెంగిజ్ ఖాన్ పేట గ్రామాల్లో పర్యటించారు. తొలుత లింగారావుపాలెంలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన మంచినీటి ప్లాంట్ ను ప్రారంభించిన ప్రత్తిపాటి రూ.13లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం కోట గ్రామంలో రూ.8లక్షలతో, చెంగిజ్ ఖాన్ పేటలో రూ.23 లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపనచేసి, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

**ఏప్రియల్ నుంచే రూ.4వేల పింఛన్ అందించిన ఘనత కూటమిప్రభుత్వానిది...**



ప్రభుత్వం త్వరలోనే గ్రామాల్లో ఇళ్లులేని పేదలకు ముందుగా స్థలాలు కేటాయించి, తర్వాత ఇళ్ల నిర్మాణం చేపడతుందని ప్రత్తిపాటి చెప్పారు. తల్లికి వందనం సాయం అరతకలిగిన ప్రతి తల్లికి అందుతుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. త్వరలోనే అన్నదాతాసుఖీభవ, నిరుద్యోగభృతి కూడా అమల్లోకి రానుందన్నారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా ఆనందించవచ్చన్నారు. కూటమిప్రభుత్వం ఏర్పడింది మే నెలలో అయినా, ఏప్రియల్ నుంచే ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.4వేల పింఛన్ అందించిందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలన్న లక్ష్యంతోనే చంద్రబాబు విశ్రాంతి లేకుండా పనిచేస్తున్నారని, ఆయన కష్టాన్ని ప్రజలు గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు.

**పవన్ వ్యాఖ్యలపై ప్రజలు ఆలోచన చేయాలి..**


జగన్ దెబ్బకు కుదేలైన రాష్ట్రాన్ని, సర్వం కోల్పోయిన ప్రజల్ని కాపాడాలంటే చంద్రబాబుకే సాధ్యమన్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ప్రజలు కూడా ఆలోచన చేయాలన్నారు. నియోజకవర్గంలో ముఖ్యంగా యడ్లపాడు మండలంలో రోడ్లు కూడా వేయని గొప్ప చరిత్ర మాజీ అవినీతి మంత్రిదని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. రోడ్ల నిర్మాణంలో అలసత్వాన్ని సహించేది లేదని, అధికారులు.. కాంట్రాక్టర్లు సకాలంలో పనులు పూర్తిచేయకుంటే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరతానని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. 2014-19 మధ్య నియోజకవర్గ అభివృద్ధికి రూ.4,200కోట్లు టీడీపీ వెచ్చిందని, ప్రజలు పనిచేసేవారిని కాదని, దోచుకునేవారిని నమ్మి ఎంతో నష్టపోయారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అమరావతి, పోలవరం పూర్తిచేసి ఆ ఫలాలు ప్రజలకు అందించాలన్నదే చంద్రబాబు జీవితాశయమని, అలాంటి నాయకుడికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, కందిమల్ల రఘురామారావు, పోపూరి వెంకయ్య, తోకల రాజేష్, సిలార్, దుర్గారావు, సుధీర్, ఏనాదుల భాస్కర్, ఏనాదుల ఆంజనేయులు, మాణిక్యారావు, హాఫీజ్, అజర్, నూర్ తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం

### రాచకొండ లక్ష్మయ్య

**పెన్ పవర్, గుంటూరు, జులై: 12**





ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూ రాజధాని పోలవరం కడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు నశిర్ అహ్మద్ సూచనలతో 51 డివిజన్ కార్పొరేటర్ ముప్పవరపు భారతి ఆధ్వర్యంలో శ్రీనగర్ 51వ డివిజన్ ప్రెసిడెంట్ బొంతల సాయి పిలుపు మేరకు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం శ్రీనగర్ ఏడో లైన్ లో నిర్వహించడం జరిగింది ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మంచి ప్రభుత్వమని ప్రతి ఒక్కరూ జేజేలు పలుకుతున్నారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూ బడుగు బలహీన వర్గాల పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారు తల్లికి వందనంతో తల్లులు సంతోషంగా ఉన్నారు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ తో మహిళలు కు వంటింటి కష్టాలు తొలగిపోయాయి, అలాగే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంపుతో అవ్వ తాతలు వితంతువులు దివ్యాంగులకు ఆర్థిక భరోసా దొరికిందని ఆనందంగా ఉన్నారని లక్ష్మయ్య తెలిపారు, గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ అండ్ ఎత్తివేసి బడుగు బలహీన వర్గాల పేద ప్రజలను ఎన్నో విధాలుగా ఇబ్బందులు పెట్టిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద కొన్ని వేల కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగినది,

గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నశిర్ అహ్మద్ ఈ ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అర్హులకు అందరికీ అందివ్వాలని ఎంతో శ్రద్ధతో న్యాయం జరిగేదిశగా మా శాసనసభ్యులు నశిర్ అహ్మద్ ముందుకు వెళుతున్నారని లక్ష్మయ్య తెలిపారు, గత వైసిపి ప్రభుత్వం లో ప్రజల హక్కులను కాలరాశిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగిందని లక్ష్మయ్య తెలిపారు, మాజీ ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి నియంతృత్వంతో ఈ రాష్ట్ర అభివృద్ధి అధోగతి పాలయిందని లక్ష్మయ్య చెప్పారు ప్రతి ఇంటిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనకు ఆశీస్సులు అందుతున్నాయి, గత వైసిపి దుర్మార్గం పరిపాలన ఇంటికి వెళ్ళిపోయిందని ప్రజలు ఇప్పుడు ఆనందంగా ఉన్నామని ప్రజల నోటి నుండి వినిపిస్తున్న మాట ఇదే ప్రజలు అంటున్నారు, ఈ కార్యక్రమంలో తొమ్మిదో బూతు ఇన్చార్జి నాగరాజు 40వ బూతు కన్వీనర్ మాధవరావు 51డివిజన్ కార్యదర్శి రామకృష్ణ 51 వ డివిజన్ సెక్రెటరీ రాజు 20వ బూతు ఇన్చార్జి గండికోట బాబు 39వ బూతు కో కన్వీనర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు పూర్తిగా తొలగించండి -కమిషనర్ పులి శ్రీనివాసులు



**పెన్ పవర్, గుంటూరు, జూలై 12**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనుల్లో భాగంగా డ్రైన్ల నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాల్లో పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ చుట్ట గుంట జంక్షన్ నుండి పీకలవాగు వరకు జరుగుతున్న డ్రైన్ నిర్మాణ పనులను, చౌడవరం, జూనం చుండూరు తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రధానంగా రోడ్లు, డ్రైన్లు నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ఆక్రమణల వలన పనుల్లో జాప్యం జరుగుతుందని, పట్టణ ప్రణాళిక అధికారులు ఆయా ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చుట్టగుంట జంక్షన్ నుండి పీకల వాగు వరకు చేపడుతున్నమేజర్ డ్రైన్ చాలా కీలకమని, మాస్టర్ ప్లాన్ మేరకు ఆక్రమణలు పూర్తిగా తొలగించి పనులు చేపట్టాలని ఆదేశించారు. జూనం చుండూరు, చౌడవరంల్లో పర్యటించి, జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలన్నారు. చుండూరులో స్థానిక హిందూ శ్మశానవాటికలో ప్రహరీ, వాచ్ మెన్ రూమ్, దహనవాటిక నిర్మాణానికి అంచనాలు సిద్దం చేసినందున వాటిని తదుపరి ఆమోదానికి పంపాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యల పై ఫిర్యాదులు అందుతున్నాయని, ఆయా ప్రాంతాలలో పారిశుధ్య పనులకు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. పర్యటనలో డిఈఈలు వెంకటరమణ, సతీష్, ఏసిపి వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ రాజేష్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక, రాము దంపతులను గుడివాడ వన్ టౌన్‌కు తరలించిన పోలీసులు...

**నాగవరప్పాడు సెంటర్లో జడ్పీ చైర్మన్ దంపతులను అడ్డుకున్న టిడిపి శ్రేణులు**







**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 11**

గుడివాడ కే కన్వెన్షన్ లో జరుగుతున్న వైసీపీ సమావేశంలో పాల్గొనేందుకు గుడివాడ వచ్చిన హారిక దంపతులు. నాగవరప్పాడు సెంటర్లో జడ్పీ చైర్మన్ దంపతులను అడ్డుకున్న టిడిపి శ్రేణులు. సుమారు గంటసేపు పైగా కారులోనే ఉప్పాల హారిక దంపతులు. జడ్పీ చైర్మన్ హారిక పై అసభ్య పదజాలంతో దుర్భాషలాడిన ఆకతాయి. ఆగ్రహంతో ఊగిపోతూ కారులో నుండి దిగే ప్రయత్నం చేసిన భర్త రాము. పోలీస్ బందోబస్తు నడుమ జడ్పీ చైర్మన్ దంపతులను స్టేషన్ కు తరలించిన పోలీసులు. స్టేషన్ నుంచి బయటకు వచ్చిన తర్వాత కన్నీటి పర్యంతమైన జడ్పీ చైర్మన్ హారిక. మహిళ అని కూడా చూడకుండా తనను దుర్భాషలాడారంటూ ఆవేదన వ్యక్తం చేసిన హారిక. సభ్య సమాజం తలదించుకునేలా గుడివాడలో టిడిపి శ్రేణులు వ్యవహరించారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన పట్టణ వైసీపీ ఇంచార్జ్ ఉప్పాల రాము.

# ఆ నియోజకవర్గం.. జనసేనదే.. రాసిపెట్టుకోవచ్చట.. !

**హైదరాబాద్ పెన్ పవర్:** అరకు పార్లమెంటు స్థానాన్ని గత ఏడాది జరిగిన ఎన్నికల్లో కూటమి పార్టీల హవా నడిచినప్పటికీ వైసీపీ దక్కించుకుంది. ఈ నియోజకవర్గంలో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా 6 ఎస్టీలకు రిజర్వ్ చేశారు. ఒకటి మాత్రమే ఎస్సీ వర్గానికి రిజర్వ్ అయింది. ఈ మొత్తం ఏడు నియోజకవర్గాల్లో కేవలం రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాత్రమే వైసిపి గెలవగా ఓవరాల్ గా ఎంపి స్థానాన్ని మాత్రం వైసిపి తన ఖాతాలో వేసుకుంది. ఇక ఇప్పుడున్న పరిస్థితి ఏంటి అనేది గమనిస్తే ప్రస్తుతం అరకు పార్లమెంటు పరిధిలో ఉన్న పార్వతీపురం మన్యం జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లా వంటి ఎస్టి సామాజిక వర్గం అధికంగా ఉన్న ఈ జిల్లాల్లో జనసేన పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.జనసేన నాయకులు తరచుగా అక్కడ పర్యటించడంతోపాటు ఆ పార్టీ అధినేత అక్కడ ఏం జరుగుతుందన్నది వారానికి ఒకసారి ఆరా తీస్తున్నారు. గిరిజనుల సౌకర్యాలు.. గిరిజనుల సమస్యలు.. గిరిజనులకు చేయాల్సిన పనులు వంటి అంశాలపై నిరంతరం పవన్ కళ్యాణ్ దృష్టి పెడుతున్నారు. దీనిని బట్టి అరకు పార్లమెంటుపై జనసేన ఒక విధమైన వ్యూహంతో అడుగులు వేస్తోంది అన్నది స్పష్టంగా తెలుస్తోంది. నిజానికి వైసీపీకి ఎంతో బలమైన ఈ పార్లమెంటు స్థానంలో క్షేత్రస్థాయిలో జనసేన బలపడడం, అదే సమయంలో పనులు కూడా చేస్తుండడం కేవలం మాట మాత్రమే కాకుండా చేతల ద్వారా కూడా గిరిజనులను ఆకర్షించే ప్రయత్నం ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్న దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.కొన్నాళ్ల కిందట రోడ్లు వేయించారు. తర్వాత గిరిజనులకు చెప్పులు పంచారు. ఇటీవల మామిడికాయలు పంపించారు. మనసును హత్తుకునే విధంగా గిరిజన జిల్లాల్లో జనసేన చాలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. దీనిని బట్టి వచ్చే ఎన్నికల్లో అరకు పార్లమెంటు స్థానాన్ని జనసేన దక్కించుకుని కూటమి తరపున పోటీ చేసినా ఆశ్చర్యం లేదనేది స్థానికంగా నాయకులు మధ్య జరుగుతున్న చర్చ. దీంతో వైసిపి ఖాతా నుంచి బలమైన అరకు పార్లమెంటు పోవచ్చు అనేది కూడా వారు చెబుతున్నారు.ంప్రస్తుతం అరకు ఎంపీగా వైసీపీ నాయకురాలు తనూజా రాణి ఉన్నప్పటికీ స్థానికంగా ఎమ్మెల్యేలు మాత్రం ఆమెకు ఏ మాత్రం సహకరించటం లేదనేది అందరికీ తెలిసిన విషయమే. ఇటీవల పార్లమెంటు స్థాయి సమావేశం నిర్వహిస్తే టిడిపి కానీ జనసేన కానీ ఒకరిని కూడా పంపించలేదు. కేవలం ఇద్దరు వైసిపి ఎమ్మెల్యేలు మాత్రమే హాజరయ్యారు. దీంతో సదరు సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండానే ముగించారు. దీనిని బట్టి అరకు పార్లమెంటు స్థానంపై జనసేన గట్టి పట్టుదలతో అడుగులు వేస్తుంది అన్నది స్పష్టం అవుతుంది. వచ్చే ఎన్నికల్లో దీనిని దక్కించుకుని ఏడుకు ఏడు చోట్ల జనసేన నాయకులు పోటీ చేసినా.. ఎంపీ స్థానం నుంచి పోటీ చేసినా ఆశ్చర్యం లేదన్న చర్చ సాగుతోంది.

# పవన్ అమాయకుడు... పాపాల భైరవుడు బాబే !



**హైదరాబాద్ పెన్ పవర్:** పేరుకు టీడీపీ కూటమి ప్రభుత్వం అంటున్నారు కానీ అందులో పెత్తనం అంతా చేసేది ఒక్క టీడీపీయే అని వైసీపీ సీనియర్ నేత మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతే కాదు కూటమి అని పేరు చెబుతూ తన పాపాలను అందరికీ అంటించే ప్రయత్నం బాబు చేస్తున్నారు అని అన్నారు. నిజానికి చూస్తే కూటమి ప్రభుత్వం కాదిది, చంద్రబాబు ప్రభుత్వమే అని ధర్మాన హాట్ కామెంట్స్ చేశారు. పాపాలు అన్నీ చేస్తున్నది చంద్రబాబే అన్నారుఇటీవల వైసీపీ పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసాదరావు మాట్లాడుతూ చంద్రబాబు మీద హాట్ కామెంట్స్ చేశారు. మోసాలు చేయడమే బాబు నైజం అన్నారు. అయినా సరే ఆయనను నమ్మి అధికారం ఇస్తున్నారని చెప్పారు. అలా మోసంతోనో మాయాజాలంతోనో అధికారం సంపాదించడమూ ఒక గొప్పతనమని టీడీపీ క్యాడర్ అంతా సంబరపడుతూ ఉంటుదని ఆయన అన్నారు.ఒక్కోసారి దొంగోడుకి కూడా పేరు వస్తుందని ఊళ్ళో దొంగతనం చేసిన వాడిని కూడా ఆరడుగుల గోడ అవలీలగా దూకేసి దొంగతనం చేశాడురా అని తెలియకుండానే పొగుడుతూంటారని ధర్మాన అన్నారు. బాబుని పొగడడం అలాంటిదే అన్నారు

చంద్రబాబు అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని ఆయన అన్ని వర్గాలను ఇపుడు మోసం చేస్తున్నారు అని ధర్మాన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ఇచ్చే హామీలతో తమకు సంబంధం లేదని బీజేపీ మొదటే తప్పుకుందని గుర్తు చేశారు. ఇక జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి సైతం ఏ విషయంలోనూ ఇవాల్వ్ మెంట్ లేదని అన్నారు. ఆయన అమాయకుడని ధర్మాన వ్యాఖ్యానించారు.తన రాజకీయం మీద అభద్రతాభావం తోనే పవన్ కళ్యాణ్ చంద్రబాబుని పొగుడుతున్నారే తప్ప మరేమీ కాదని అన్నారు. ఇలా కూటమి ప్రభుత్వంలో మొత్తానికి మొత్తం పెత్తనం చేస్తూ ఏడాదిగా ఏమీ చేయకుండా టీడీపీ మోసం చేస్తోంది అని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంగానే దీనిని అందుకే చూడాలని ఆయన కార్యకర్తలకు హితబోధ చేసారు.మరో వైపు చూస్తే అత్యంత వెనకబడిన బీద జిల్లా అయిన శ్రీకాకుళానికి ఏడాది పాలనలో బాబు వేయి కోట్ల రూపాయలు కూడా కేటాయించలేదని ధర్మాన మండిపడ్డారు. ఏపీ వార్షిక బడ్జెట్ రెండు లక్షల కోట్ల రూపాయలుగా ఉంటే ఒక వేయి కోట్లు శ్రీకాకుళం అభివృద్ధికి కేటాయించలేరా అని ఆయన ప్రశ్నించారు. క్యాపిటల్ ఎక్స్ పెండించర్ గా వేయి కోట్లు ఇవ్వలేని ప్రభుత్వంగా టీడీపీ ఉందని ఆయన అన్నారు.మొత్తం మీద చూస్తే చాలా కాలానికి నోరు తెరచినా ఘాటైన విమర్శలే ధర్మాన చంద్రబాబు మీద చేశారు అని అంటున్నారు. బాబు అధికారంలోకి రావడానికి మోసపూరితమైన మాటలు మాయ మాటలే చెబుతున్నారని అయితే మా బాబు ఎలాగోలా అధికారం తెచ్చేస్తాడు అన్నది ఆ పార్టీ క్యాడర్ ధైర్యం అని ధర్మాన చెప్పుకొచ్చారు. ఇక పవన్ ని అమాయకుడు ఆయనని అలా వదిలేయండి అన్ ధర్మాన చెప్పడమే విశేషం.

# ట్రంప్ కి మరో బ్రేకప్ ?

**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా రాజకీయ వ్యవస్థను మరోసారి కుదిపేసే పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ట్రంప్ ప్రభుత్వానికి సమీప వర్గంగా భావించే, భారత సంతతికి చెందిన ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ తన పదవికి రాజీనామా చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దేశాన్ని షేక్ చేసిన ఎప్‌స్టీన్ ఫైల్స్ వ్యవహారం నేపథ్యంలో.. ఆయన ఈ నిర్ణయం తీసుకునే అవకాశముందని అమెరికా స్థానిక మీడియా ప్రచారం చేస్తోంది.



### ఎప్‌స్టీన్ ఫైల్స్.. రాజకీయ భూకంపం

జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం వ్యవహారానికి సంబంధించిన "ఎప్‌స్టీన్ ఫైల్స్" అమెరికా వ్యాప్తంగా సంచలనం రేపాయి. ఈ కేసులో పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీలు కాంటాక్ట్‌లలో ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. విచారణ బాధ్యత ఎఫ్‌బీఐ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ (డీవోజే) చేతుల్లో ఉన్నప్పటికీ.. దర్యాప్తులో పారదర్శకత లేదని పలువురు అధికారులే విమర్శలు చేస్తున్నారు.

### డాన్ బోంగినో రాజీనామా అంచనా

ఎఫ్‌బీఐ డిప్యూటీ డైరెక్టర్‌గా ఉన్న డాన్ బోంగినో ఇటీవల సెలవుపై వెళ్లిన తర్వాత, ఆయన పామ్ బాండీ వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. "బాండీ ఉండగానే తిరిగి విధుల్లోకి రావడం తనకు ఇష్టం లేదని" ఆయన పేర్కొన్నారని కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో బోంగినో రాజీనామా చేస్తే.. కాష్ పటేల్ కూడా అదే బాటలో వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది.

### కాష్ పటేల్ అసంతృప్తి కారణం

ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కాష్ పటేల్.. పామ్ బాండీ తీరుపై అసంతృప్తిగా ఉన్నారు. ముఖ్యంగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లోని కొన్ని కీలక పత్రాలను విడుదల చేయకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. "పామ్ బాండీ ఉండగానే దర్యాప్తు సరైన దిశగా సాగదనే" భావన కాష్‌లో ఏర్పడిందని స్థానిక జర్నలిస్టులు తెలిపారు.

### ట్రంప్ వర్గాల్లో ఉత్కంఠ

ఈ పరిణామాలు ట్రంప్ శిబిరంలో తీవ్ర కలకలం రేపాయి. గతంలో ఎలాన్ మస్క్ "బిగ్ బ్యూటిఫుల్ బిల్లు" విషయంలో విభేదాలతో డోజ్ వదిలిన సందర్భం గుర్తుకు వస్తోంది. ఇప్పుడు కాష్ పటేల్ కూడా అదే తరహాలో వ్యవహరిస్తున్నారని అంటున్నారు. ఎఫ్‌బీఐ – డీవోజే వ్యవహారంపై ట్రంప్ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం.

### మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (MAGA) శ్రేణుల్లో అసంతృప్తి

ఇక ట్రంప్ మద్దతుదారులైన MAGA వర్గాలు కూడా ఈ వ్యవహారంపై తీవ్రమైన అసంతృప్తితో ఉన్నాయని తెలుస్తోంది. లారా లూమర్ వంటి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు బాండీపై విమర్శలు గుప్పిస్తున్నారు. పారదర్శకత లోపించిందని, ప్రజలకు నిజాలు తెలియకుండా మౌనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వచ్చాయి.

### కాష్ పటేల్ పరిచయం

గుజరాత్‌కు చెందిన కుటుంబంలో జన్మించిన కశ్యప్ ప్రమోద్ పటేల్ (కాష్ పటేల్), న్యూయార్క్‌లో 1980లో జన్మించారు. మియామీలో లాయర్‌గా పనిచేసిన ఆయన, ట్రంప్‌కు దగ్గరయ్యి వెహికల్ లీగల్ అడ్వైజర్ హోదాలో పనిచేశారు. 2025 ఫిబ్రవరి 22న ఎఫ్‌బీఐ 9వ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేకత ఏమిటంటే.. ఆయన భగవద్గీత మీద చేయి ఉంచి ప్రమాణం చేశారు.

ఈ క్రమంలో ఎఫ్‌బీఐలో పై స్థాయిలో మార్పులు రావడం ఖాయంగా కనిపిస్తోంది. బోంగినో రాజీనామా చేస్తే.. వెంటనే కాష్ పటేల్ కూడా వెళ్లే అవకాశం కనిపిస్తోంది. ఎఫ్‌బీఐ%–%డీవోజే మధ్య పోరు.. ఎప్‌స్టీన్ ఫైల్స్ నిజంగా ఏమి వెలికి తీయబోతున్నాయన్న ఉత్కంఠను మరింత పెంచుతోంది. పారదర్శకత కోసం పోరాడుతున్నవారికి ఇది ఓ కీలక మలుపు కావచ్చు.

# బండి VS భూమన : తిరుమలపై మరో రచ్చ

**హైదరాబాద్ పెన్ పవర్:** కలియుగ వైకుంఠంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరచూ వివాదాలకు వేదికగా మారుతుండడం ఆందోళన కలిగిస్తోంది. సాధారణంగా భక్తులు పవిత్ర స్థలంగా భావించే తిరుమల, ఇటీవలి కాలంలో రాజకీయ వ్యాఖ్యలకు, వివాదాలకు కేంద్ర బిందువుగా మారడం భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరుస్తోంది. ఈ వివాదాలు తిరుమల పవిత్రతను దెబ్బతీయడంతో పాటు, ప్రజల విశ్వాసాన్ని కూడా బలహీనపరుస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



### బండి సంజయ్ వ్యాఖ్యలతో రాజకీయ వేడి

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తిరుమలలో మరోసారి మత రాజకీయ చర్చను రాజేశాయి. టీటీడీలో వెయ్యి మందికి పైగా అన్యమత ఉద్యోగులు ఉన్నారని, వారిని తక్షణమే తొలగించాలని ఆయన చేసిన ప్రకటన రాజకీయంగా తీవ్ర దుమారానికి దారి తీసింది. ఈ వ్యాఖ్యలు కొందరికి మతపరమైన హక్కులపై దాడిగా కనిపిస్తుండగా, మరికొందరికి ఆలయ పవిత్రత, పరిరక్షణలో భాగంగా అనిపిస్తున్నాయి. మతపరమైన ప్రాతిపదికన ఉద్యోగులను తొలగించాలనే డిమాండ్, మత స్వేచ్ఛపై చర్చను రేకెత్తించింది.

### భూమన కరుణాకర్ రెడ్డి కౌంటర్

బండి సంజయ్ వ్యాఖ్యలపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. గతంలో టీటీడీ బోర్డు కేవలం 22 మంది అన్యమత ఉద్యోగులను మాత్రమే గుర్తించిందని స్పష్టం చేస్తూ, బండి సంజయ్ చెబుతున్న సంఖ్య పూర్తిగా అసత్యమని ఆరోపించారు. బండి సంజయ్ వ్యాఖ్యలు శ్రీవారి ఆలయ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయని, దీని వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని భూమన అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి తెలియకుండానే ఇటువంటి ప్రకటనలు చేయడం వెనుక ఉద్దేశం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

### ప్రభుత్వ మౌనంపై విమర్శలు

బండి సంజయ్ వ్యాఖ్యలు చేసి 24 గంటలు గడుస్తున్నా, టీటీడీ అధికారులు, పాలకమండలి, ప్రభుత్వం కూడా ఎటువంటి స్పందన ఇవ్వకపోవడంపై భూమన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మౌన సమ్మతి అని అభివర్ణిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అధికార కూటమి ప్రభుత్వమే ఈ వ్యాఖ్యలను సమర్థిస్తుందా అని ఆయన గట్టి ప్రశ్నను సంధించారు. ప్రభుత్వ మౌనం ఈ వివాదాన్ని మరింత తీవ్రతరం చేయడానికి కారణమైందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### వాస్తవ పరిస్థితి ఏమిటి?

ప్రస్తుతం టీటీడీలో పనిచేస్తున్న ఉద్యోగుల మతపరమైన ప్రాతినిధ్యంపై స్పష్టమైన లెక్కలను ప్రభుత్వం గానీ, టీటీడీ యాజమాన్యం గానీ ప్రజలకు అందుబాటులో ఉంచకపోవడం గందరగోళానికి దారితీస్తోంది. మతాన్ని ఆధారం చేసుకుని ఉద్యోగులపై ప్రశ్నలు లేవనెత్తడం సరైనదేనా? లేక ఆలయ భద్రత, పవిత్రతకు సంబంధించి వాస్తవాలను నిర్ధారించడం అవసరమా? అనే చర్చ కొనసాగుతోంది. ఈ విషయంలో పారదర్శకత లేకపోవడం అపోహలకు తావిస్తోంది.

### భక్తుల ఆందోళన

ఇలాంటి వివాదాలు దేవస్థానం పవిత్రతను దెబ్బతీయడంతో పాటు, కోట్లాది మంది భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నాయి. తిరుమల అనేది కేవలం ఒక ప్రార్థనా స్థలం కాదని, అది కోట్లాది మంది విశ్వాసానికి, భక్తికి ప్రతీక అన్నది చాలామంది అభిప్రాయం. అక్కడ జరిగే ప్రతి చర్య దేశవ్యాప్తంగా భక్తులపై ప్రభావం చూపుతుంది. తిరుమల వంటి పవిత్ర క్షేత్రాన్ని రాజకీయ వ్యాఖ్యల కేంద్రంగా మార్చకూడదన్న అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది.

టీటీడీ యాజమాన్యం, ప్రభుత్వం ఈ వివాదంపై తక్షణమే స్పష్టమైన ప్రకటన చేసి, భక్తుల అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది. మత స్వేచ్ఛను పరిరక్షిస్తూనే, ఆలయ పవిత్రత, పరిరక్షణను సమతుల్యంగా నిలిపే బాధ్యతను అన్ని వర్గాలూ గుర్తించాలి. పవిత్రమైన పుణ్యక్షేత్రాలను రాజకీయాలకు అతీతంగా ఉంచడం, భక్తుల విశ్వాసాన్ని కాపాడటం అందరి బాధ్యత.

# మొన్న రాజాసింగ్.. నేడు లక్ష్మణ్.. బీజేపీలో రాజుకుంటోందా?

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ బీసీ ముఖ్యమంత్రి హామీ కాకరేపుతోంది. తాజాగా రాజాసింగ్ రాజీనామా, కె. లక్ష్మణ్ వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారి తీశాయి. బీసీలకు ముఖ్యమంత్రి పదవి ఇస్తామన్న హామీ నిజంగానే అమలు అవుతుందా లేక కేవలం ఎన్నికల జిమ్మిక్కా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ముఖ్యంగా పార్టీలో అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వకపోవడంపై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల విమర్శలు, అంతర్గత కుమ్ములాటలు బీజేపీకి కొత్త తలనొప్పిని తెచ్చిపెట్టాయి.



### బీసీ ముఖ్యమంత్రి హామీ.. ఆచరణలో ఎంతవరకు సాధ్యం?

2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ తెలంగాణలో బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేస్తామని హామీ ఇచ్చింది. స్వయంగా ప్రధానమంత్రి మోదీ ఈ ప్రకటన చేశారు. రాష్ట్రంలో జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ ఓటర్లను ఆకర్షించేందుకు బీజేపీ వేసిన వ్యూహంగా ఇది కనిపిస్తుంది. కె. లక్ష్మణ్ సైతం ఇతర రాష్ట్రాల్లో బీజేపీ బీసీలను ముఖ్యమంత్రులుగా చేసిందని గుర్తు చేశారు. అయితే ఈ హామీ కేవలం ఎన్నికల కోసమేనా లేక నిజంగానే బీసీలను ముఖ్యమంత్రి చేసే నిబద్ధత బీజేపీకి ఉందా అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

### రాజాసింగ్ రాజీనామా – అంతర్గత కలహాలకు నిదర్శనమా?

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను రాష్ట్ర బీజేపీ జాతీయ నాయకత్వానికి పంపడం, దానిని జాతీయ నాయకత్వం ఆమోదించడం బీజేపీలో అంతర్గత ఇబ్బందులను స్పష్టం చేస్తుంది. ఈ రాజీనామా వెనుక బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించే ఉద్దేశం ఉందా లేక ఇతర రాజకీయ కారణాలు ఉన్నాయా అనేది ఇంకా స్పష్టత రాలేదు. బీసీ ముఖ్యమంత్రి హామీకి, రాజాసింగ్ రాజీనామాకు నేరుగా సంబంధం ఉందా అనేది కూడా ఇంకా అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. ఇది పార్టీలోని పాత, కొత్త నాయకుల మధ్య నెలకొన్న విభేదాలకు నిదర్శనంగా కొందరు విశ్లేషిస్తున్నారు.

### బీజేపీ బీసీ నాయకత్వ చరిత్ర – తెలంగాణలో మలుపులు

బీజేపీకి బీసీలను ముఖ్యమంత్రులుగా చేసిన చరిత్ర ఉందని కె. లక్ష్మణ్ ఉదహరించారు. ఉత్తరప్రదేశ్‌లో కల్యాణ్ సింగ్, బిహార్‌లో నితీష్ కుమార్ వంటి బీసీ నేతలు ముఖ్యమంత్రులుగా పనిచేశారు. తెలంగాణలో కూడా చలపతిరావు, బండారు దత్తాత్రేయ, బండి సంజయ్ వంటి బీసీ నేతలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించింది. అయితే, తాజాగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీజేపీని బీసీలపై "మొసలి కన్నీరు" కారుస్తోందని, రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీలకు ఇవ్వలేదని ప్రశ్నిస్తున్నాయి.

### బీసీ సామాజిక వర్గంపై ప్రభావం – అసంతృప్తి పెల్లుబుకుతోందా?

ప్రస్తుతం బీజేపీ అధ్యక్ష పగ్గాలు బీసీలకు ఇవ్వకపోవడం పార్టీలో అంతర్గత ఒత్తిడికి దారితీసినట్లు తెలుస్తోంది. గతంలో ఈటల రాజేందర్, డీకే. అరుణ, ధర్మపురి అర్వింద్ వంటి బీసీ నేతలను ప్రముఖ పదవులకు పరిగణించినప్పటికీ, రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం బీసీ నేతను ఎంపిక చేయకపోవడం విమర్శలకు దారితీసింది. ఈ క్రమంలో రాజాసింగ్ రాజీనామా, లక్ష్మణ్ బీసీ ముఖ్యమంత్రి వ్యాఖ్యలు బీజేపీలో ఏం జరుగుతుందన్న చర్చకు దారితీశాయి. బీసీ సామాజిక వర్గంలో కూడా ఈ అంశంపై కొంత అసంతృప్తి నెలకొనే అవకాశం ఉంది.

మొత్తంగా, తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రి హామీ, అంతర్గత రాజకీయాలు రానున్న కాలంలో పార్టీ భవిష్యత్తును ఏ విధంగా ప్రభావితం చేస్తాయో వేచి చూడాలి. బీసీ సామాజిక వర్గాన్ని ఆకట్టుకోవడానికి బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో, పార్టీలోని అంతర్గత విభేదాలను అధిగమించి ముందుకు సాగగలుగుతుందో చూడాలి.

# అప్పటివరకు వైట్ బాల్ సిరీస్ ఆడను..
# క్రికెట్‌కు కమ్మిన్స్ షార్ట్ బ్రేక్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా వన్డే, టెస్ట్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ క్రికెట్ కు చిన్న బ్రేక్ ఇవ్వబోతున్నాడు. కొన్ని నెలల పాటు క్రికెట్ కు దూరంగా ఉండాలనే నిర్ణయం తీసుకున్నాడు. కమ్మిన్స్ తీసుకున్న ఈ నిరణయానికి కారణం లేకపోలేదు. 2026లో ఇంగ్లాండ్ పై ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ జరగబోతుంది. ఈ మెగా సిరీస్ ను దృష్టిలో పెట్టుకొని రెస్ట్ తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలిపాడు. నవంబర్ 21 నుంచి యాషెస్ స్టార్ట్ అవుతుంది. సొంతగడ్డపై జరగబోయే ఈ టెస్ట్ సిరీస్ ను ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఆస్ట్రేలియా ఉంది. టెస్ట్ కెప్టెన్ గా కమ్మిన్స్ 5 టెస్ట్ మ్యాచ్ లు ఆడాలంటే అతనికి రెస్ట్ కావాల్సి ఉంది.

ప్రస్తుతం కమ్మిన్స్ వెస్టిండీస్ టూర్ లో ఉన్నాడు. ఈ పర్యటనలో భాగంగా మూడో టెస్టు మ్యాచ్ ఆడతాడు. ఇప్పటికే ఆస్ట్రేలియా తొలి రెండు టెస్ట్ మ్యాచ్ లు గెలిచి చివరి టెస్ట్ మిగిలి ఉండగానే సిరీస్ ను 2-0 తేడాతో గెలుచుకుంది. టెస్ట్ సిరీస్ తర్వాత జరగబోయే 5 టీ 20 మ్యాచ్ ల సిరీస్ కు తాను అందుబాటులో ఉండదని కమ్మిన్స్ ఇప్పటికే ప్రకటించాడు. తాజాగా శనివారం (జూలై 12) న సౌతాఫ్రికాతో జరగబోయే వైట్ బాల్ సిరీస్ కు దూరంగా ఉంటానని కన్ఫర్మ్ చేశాడు. సౌతాఫ్రికాతో ఆస్ట్రేలియా మూడు వన్డేలు.. మూడు టీ20 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. తాను నెల నుంచి ఆరు వారాల పాటు ఎలాంటి క్రికెట్ ఆడబోనని.. ఈ క్రమంలో తన ఫిట్ నెస్ పై పూర్తి ఫోకస్ పెడతానని కమ్మిన్స్ తెలిపాడు. సమ్మర్ లో సొంతగడ్డపై జరగబోయే యాషెస్ సిరీస్ కు ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని చెప్పుకొచ్చాడు. న్యూజిలాండ్, ఇండియాతో జరగబోయే సిరీస్ లకు తాను అందుబాటులో ఉండే అవకాశం ఉందని కంబ్యాక్ పై హింట్ ఇచ్చాడు. ఆస్ట్రేలియా డొమెస్టిక్ క్రికెట్ షెఫీల్డ్ షీల్డ్ టోర్నీ ఆడొచ్చని తెలిపాడు. ఐపీఎల్ టోర్నీ.. ఆ తర్వాత టెస్ట్ ఛాంపియన్ షిప్.. వెస్టిండీస్ తో రెండు మ్యాచ్ ల సిరీస్ తో కమ్మిన్స్ గత నాలుగు నెలలుగా బిజీ క క్రికెట్ ఆడుతున్నాడు.

# సిరీస్‌లో రెండోది.. ఇంగ్లాండ్‌లో నాలుగోది: లార్డ్స్‌లో సెంచరీతో చెలరేగిన రాహుల్



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ పుట్టినిల్లు లార్డ్స్ లో సెంచరీ కొట్టడం ఎవరికైనా ప్రత్యేకమే. ముఖ్యంగా టెస్టుల్లో ఈ ఘనతను అందుకుంటే అంతకంటే గొప్ప విషయం మరొకటి ఉండదు. టీమిండియా వెటరన్ బ్యాటర్ కేఎల్ రాహుల్ లార్డ్స్ లో సెంచరీ చేసి ఆకట్టుకున్నాడు. ఇంగ్లాండ్ తో జరుగుతున్న మూడో టెస్టులో 176 బంతుల్లో రాహుల్ తన సెంచరీ మార్క్ అందుకున్నాడు. కేఎల్ ఇన్నింగ్స్ లో 13 ఫోర్లు ఉన్నాయి. రాహుల్ టెస్ట్ కెరీర్ లో ఇది 10 సెంచరీ కాగా.. ఈ సిరీస్ లో రెండోది. అంతకముందు లీడ్స్ టెస్టు రెండో ఇన్నింగ్స్ లో రాహుల్ సెంచరీ కొట్టాడు.

మూడో రోజు లంచ్ తర్వాత 66 ఓవర్ నాలుగో బంతికి ఆర్చర్ బౌలింగ్ లో సింగిల్ తీసి రాహుల్ ప్రతిష్టాత్మక గ్రౌండ్ లో శతకాన్ని అందుకున్నాడు. ఇంగ్లాండ్ గడ్డపై రాహుల్ టెస్టుల్లో ఇది నాలుగో సెంచరీ కావడం విశేషం. ఈ సిరీస్ లో సూపర్ ఫామ్ లో ఉన్న రాహుల్ లార్డ్స్ టెస్టులో ఒక్కడే పోరాడుతూ టీమిండియాను ముందుకు తీసుకెళ్తున్నాడు. ప్రస్తుతం తొలి ఇన్నింగ్స్ లో టీమిండియా 5 వికెట్ల నష్టానికి 254 పరుగులు చేసింది. సెంచరీ తర్వాత రాహుల్ బషీర్ బౌలింగ్ లో స్లిప్ లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో టీమిండియా ఐదో వికెట్ ను కోల్పోయింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 112.3 ఓవర్లలో 387 రన్స్‌కు ఆలౌటైంది. జో రూట్ (104) సెంచరీ పూర్తి చేసుకోగా.. బ్రైడన్ కార్స్ (56), జేమీ స్మిత్ (51) ఫిఫ్టీలతో రాణించారు. బుమ్రా ఐదు వికెట్లు పడగొట్టగా.. సిరాజ్ (2/85) రెండు వికెట్లు తీశాడు.

# ఆ రూల్ ఉంటే కోహ్లీ మరింత రెచ్చిపోయి ఆడేవాడు.. బీసీసీఐపై రైనా అసహనం




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాలో బోర్డర్%-%గావస్కర్ ట్రోఫీలో ఇండియా 1%-%3తో ఓడిన తర్వాత బీసీసీఐ కొన్ని కొత్త రూల్స్ తీసుకొచ్చింది. 45 కంటే ఎక్కువ రోజులు జరిగే టూర్‌లో ఆటగాళ్ల కుటుంబ సభ్యులు 14 రోజులు మాత్రమే వారితో ఉండవచ్చు. షార్ట్ టూర్లలో ప్లేయర్ల భార్యాపిల్లాలు లేదా గర్ల్‌ఫ్రెండ్స్ ఒక్క వారం మాత్రమే ఉండేలా పరిమితి విధించింది. ఈ రూల్ పై కోహ్లీతో సహా దిగ్గజ క్రికెటర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. తాజాగా టీమిండియా మాజీ క్రికెటర్ సురేష్ రైనా బీసీసీఐ తీసుకొచ్చిన ఫ్యామిలీ రూల్ పై తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. టీమిండియా స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీని రైనా ఉదాహరణగా తీసుకొని తన యూట్యూబ్ ఛానెల్‌లో రణవీర్ అల్లాబాడియాతో మాట్లాడాడు. " విదేశీ పర్యటనలో కుటుంబం ఉండటం చాలా ముఖ్యం. నేను బీసీసీఐ రూల్ ను వ్యతిరేకిస్తున్నాను. కుటుంబని ఖచ్చితంగా అనుమతించాలి. ఫామ్ లో లేని ఆటగాళ్లు తమ ఫామ్‌ను తిరిగి పొందడానికి కుటుంబం సహాయపడుతుంది. కోహ్లీ వాళ్ళ కూతురు స్టాండ్స్ లో నించొని చప్పట్లు కొడుతుంటే ఒకసారి ఊహించుకోండి. కోహ్లీకి ఇది గర్వించే క్షణం. విరాట్ (కోహ్లీ) అత్యుత్తమ ఫామ్‌లో లేకుంటే.. అతని కుమార్తెను చూస్తే పరుగుల వరద పారిస్తాడు". అని రైనా చెప్పుకొచ్చాడు.

ఈ సందర్భంగా 2018లో దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో చాలా బాగా ఆడిన తన వ్యక్తిగత అనుభవాన్ని కూడా రైనా పంచుకున్నాడు. "కుటుంబంతో కలిసి ఉండాలి. నా భార్య లేకపోతే, నేను 2018లో (దక్షిణాఫ్రికాపై) ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలిచి ఉండే వాడిని కాదు". అని రైనా అన్నాడు. ఈ విషయంపై ఆర్‌సీబీ ఇన్నోవేషన్ ల్యాబ్ సమ్మిట్‌లో కోహ్లీ నాలుగు నెలల క్రితం తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. 'కుటుంబం ఎంత ముఖ్యమో చెప్పడం కష్టం. మైదానంలో ఎంతటి ఒత్తిడి ఎదురైనా తిరిగొచ్చి కుటుంబంతో గడిపితే మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఆటలో నిరాశకు గురైనప్పుడు మనకు ఇష్టమైన వారు పక్కనే ఉంటే ఆ బాధ నుంచి కోలుకోవచ్చు. నా వరకు గదిలో ఒంటరిగా కూర్చొని బాధపడటం ఇష్టం లేదు. అందరిలానే సాధారణ జీవితాన్ని కొనసాగించాలనుకుంటాను. ఆడటం నా బాధ్యత, కానీ కుటుంబంతో గడిపే సమయం నా నిజమైన ఆనందం. అందుకే నేనెప్పుడూ కుటుంబంతో గడిపే సమయాన్ని కోల్పోకుండా చూసుకుంటా. నేనే కాదు ఏ ఆటగాడైనా కుటుంబం తమతోనే ఉండాలని అంటాడు. కానీ ఈ విషయం గురించి కొందరు సంబంధం లేని వ్యక్తులు చర్చలు జరపడం చూసి బాధ కలుగుతోంది' అని విరాట్ పేర్కొన్నాడు. ఇక, తన ఫిట్‌నెస్, తీసుకునే డైట్ విషయంలో తల్లిని ఒప్పించడం ఎంతో కష్టమైందని కోహ్లీ చెప్పాడు.



సోనాల్ కుక్రేజా యొక్క కలర్ ఛాయిస్ ఆన్‌లైన్‌లో హృదయాలను గెలుచుకుంది

# అందాల హద్దులు దాటిన కీర్తి ఆ శృతి మించడం లేదు..!



మహానటి ఫేం కీర్తి సురేష్ కెరీర్ ఆరంభం నుంచి స్కిన్ షో కి దూరం గా ఉంటూ వచ్చింది. ముఖ్యంగా సినిమాల్లో అడుగు పెట్టిన కొన్ని సంవత్సరాల పాటు కనీసం నడుము అందాన్ని కూడా చూపించకుండా సినిమాల్లో నటిస్తూ వచ్చింది. కీర్తి సురేష్ కేవలం నటనతో గుర్తింపు దక్కించుకుంటుంది, అందాల ఆరబోత చేయకుండానే ఇంతటి పాపులారిటీని సొంతం చేసుకుంటే ఇక స్కిన్ షో చేస్తే ఏ స్థాయిలో ఈమె స్టార్‌డం దక్కించుకుంటుందో కదా అంటూ చాలా మంది కామెంట్ చేశారు. చాలా మంది చాలా రకాలుగా ప్రయత్నించినా కూడా కీర్తి సురేష్ కెరీర్ ఆరంభంలో స్కిన్ షోకి ఓకే చెప్పలేదు. ఏ ఒక్క సినిమాలో కనీసం చిన్న రొమాంటిక్ సీన్స్‌లో కూడా ఈమె నటించలేదు.

స్కిన్ షోకి, రొమాంటిక్ సీన్స్‌కి దూరంగా ఉండటం వల్ల టాలీవుడ్‌లో ఆఫర్లు తగ్గాయి, కోలీవుడ్‌లోనూ ఈమెకు స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కడం లేదు. దాంతో మెల్ల మెల్లగా తాను కూడా రూట్ మారాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అందుకే స్కిన్ షో కి ఈ అమ్మడు రెడీ అయింది. ఆ మధ్య మహేష్ బాబు హీరోగా వచ్చిన సర్కారు వారి పాట సినిమాలో ఒక మోస్తరు స్కిన్ షో చేసింది. అంతే కాకుండా ఆ సినిమాలో కాస్త మహేష్ బాబుతో రొమాంటిక్ యాంగిల్ ఉన్న పాత్రలో కనిపించింది. కీర్తి సురేష్‌ను ఆ సినిమాలో చూసి చాలా మంది షాక్ అయ్యారు. ఇక బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన బాబీ జాన్ సినిమాతో మరో మెట్టు ఎక్కింది. రొమాంటిక్ సీన్స్, స్కిన్ షోకి ఈ అమ్మడు దాదాపుగా ఓకే చెప్పినట్లే అని దాంతో క్లారిటీ ఇచ్చింది. సౌత్ ఇండియాలోనే కాకుండా ఎక్కడైనా సినిమాల్లో హీరోయిన్స్ అలరించాలంటే ఖచ్చితంగా స్కిన్ షో చేయాల్సిందే, స్టార్ డం దక్కాలంటే రొమాంటిక్ సీన్స్ చేయాల్సిందే. ఈ మధ్య కాలంలో స్టార్ హీరోల సినిమాల్లో లిప్ లాక్ సీన్స్ కామన్ అయ్యాయి. అందుకే చాలా మంది హీరోయిన్స్ లిప్ లాక్ సీన్స్‌కు ఇష్టం లేకున్నా ఓకే చెబుతున్నారు. ఆఫర్లు రావాలంటే కొన్ని విషయాల్లో చూసి చూడనట్లు ఉండాలని, అన్నింటికి ఓకే చెప్పాలని కొందరు హీరోయిన్స్ అంటూ ఉంటారు. అలా ఉంటేనే ఇండస్ట్రీలో ముఖ్యంగా కమర్షియల్ సినిమాల్లో నటించే అవకాశాలు వస్తాయని అంటారు. కీర్తి మాత్రం అందంగా కనిపించే విషయంలో హద్దులు దాటింది కానీ ముద్దు విషయంలో మాత్రం శృతి మించను అంటోంది. ఒక మోస్తరు వరకు స్కిన్ షో చేయడానికి ఈ అమ్మడు రెడీ అంటోంది. ఇప్పటి వరకు చేసిన దానితో పోల్చితే కీర్తి సురేష్‌ను ఇంకాస్త ఎక్కువగానే స్కిన్ షో లో చూసే అవకాశాలు ఉన్నాయి. కానీ రొమాంటిక్ సీన్స్ ముఖ్యంగా లిప్ లాక్ సీన్స్‌లో ఆమెను చూసే అవకాశం లేదని అంటున్నారు. పెళ్లి తర్వాత సహజంగా హీరోయిన్స్ స్కిన్ షో కి దూరంగా ఉంటారు. కానీ కీర్తి సురేష్ ఇన్నాళ్లు స్కిన్ షో చేయకుడా ఉండి, పెళ్లి అయిన తర్వాత ఇప్పుడు స్కిన్ షోకు ఓకే చెప్పడం విడ్డూరంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కీర్తి సురేష్ ముందు ముందు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి. త్వరలో ఈమె తెలుగులో విజయ్ దేవరకొండతో సినిమాను చేసే అవకాశాలు ఉన్నాయి. ఆ విషయమై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరో వైపు తమిళ్, హిందీలోనూ ఈమె ప్రాజెక్ట్‌లు చేస్తూనే ఉంది.



గ్రేస్ మెట్స్ బోల్డ్‌నెస్: దేవియాని శర్మ యొక్క అద్భుతమైన చీర లుక్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com